స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 212 * హైద్రాబాదు 12—8—1963 సోమవారం 4 పేజీలు 7 నయాపైసలు

101844

ఆసియాటిక్ ఆక్సిజన్ ఫ్యాక్టరీ శంకుస్థాపన

హైద్రాబాద్, ఆగస్టు 11

40లక్షలఖర్చుతో స్థాపించబడునున్న ఆసియాటిక్ ఆక్సిజన్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి రేపుప్రాయంత్రం శంకుస్థాపన జరుపుతారు. నర్సాపూర్ రోడ్డు సమీపాన జరిగే యీ ఉత్సవానికి పరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు. ఈఫ్యాక్టరీ నిర్మాణం ఈ సంవత్సరాంతానికే పూర్తి కాగలదనీ పటా ఇందులో 30 మిలియన్ ఘనపుటడుగుల ఆక్సిజన్ ఉత్పత్తి కాగలదనీ తెలుస్తున్నది.

ఈజిప్టులో 5 వేల ఖైదీల విడుదల

కైరో, ఆగస్టు 11

రిపబ్లిక్ డిక్రీకింద మొత్తం 5 వేలమంది ఖైదీలను విడుదల చేసినట్లు ఐక్యఅరబ్ రిపబ్లిక్ రేడియోకాంగశాఖ ప్రకటించింది. ఈ ఖైదీలంతా కనీసం తమకు విధించిన శిక్షా పరిమితిలో సగభాగాన్ని అనుభవించినవారేనట.

1952 లో జులై 23న జరిగిన ఈజిప్టు విప్లవపు 11వ వార్షికోత్సవ సందర్భముగా ఖైదీల విడుదల జరిగిందట.

చైనాసేనల్ని తరిమికొట్టే ఏర్పాట్లన్నీ జరిగాయి

తెలుగు జయదేవుడు క్షేత్రయ్యకు నతులు

త్రిశతి ఉత్సవసందర్భంగా ఢిల్లీ రేడియోకేంద్రం నుండి డా॥గోపాలరెడ్డి ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

అనాదిగా భారతీయ సంగీతాన్ని అమృతవర్షిణి కావిస్తున్న వాగ్గేయకారుల కోవలో ఉజ్జ్వలతారక క్షేత్రయ్యఅని ఈరాత్రి ఆలిండియారేడియో ఢిల్లీకేంద్రనుండి క్షేత్రయ త్రిశతిఉత్సవ సందర్భముగా సమాచార ప్రసార శాఖమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి కొనియాడారు.

క్షేత్రయ్య పదాలు దక్షిణ భారతదేశంలో విస్తృత ప్రచారంలోఉన్నాయి. శాస్త్రీయ సంగీత అభివృద్ధికి ఆయన రచనల ప్రభావమే తగినదీ ఉంది. ఈనాటికీ క్షేత్రయ సాహిత్యం సంగీతరంగంమీద చెరగని ముద్రగానే ఉంటున్నదని డా॥ గోపాలరెడ్డి అన్నారు. నృత్యనాటక ఘటికికెందిన కర్నాటక శాస్త్రీయ సంగీతరీతియగు పదరచనలో క్షేత్రయ్య అడుగేసిన చేయిఅని ఆయన పేర్కొన్నారు.

భగవంతునితో సాన్నిహిత్యానికి తపనపడే భక్తిభావాన్ని ప్రదర్శిస్తూ మధురభక్తి ఫలితంలో ప్రవాసిన ఆయన పదాలు సంగీతంతోపాటు సాహిత్యాన్ని తీర్చిదిద్దినవని డా॥ గోపాలరెడ్డి మతించారు. ఉత్తరాదిలో జయదేవుడు విద్యాపతులు సాధించిన రీతిని క్షేత్రయ్య తెలుగుపదాలలో సాధించాడని ఆయన ఉపమించారు.

జన్మాష్టమినాడే క్షేత్రయ్య జయంతి కలిసివచ్చింది. ఈ సందర్భముగా ఆలిండియా రేడియో క్షేత్రయ్య సప్తాహం జరుపుతున్నది.

రక్షణనిధికి లక్షన్నర

కార్పొరేషన్ అధికారుల విరాళాలు

హైద్రాబాదు, ఆగస్టు 11

భారత రక్షణనిధికి ఇప్పటివరకూ 159154 లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అందజేశారు. ఈ మొత్తంలో మేయరు, డిప్యూటీ మేయరు, కార్పొరేటర్లు ఇచ్చిన విరాళాలుకూడా ఉన్నాయి. వీరంతా కలిసి రు: 18947 లు విరాళాలుగా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

"వికసించనికుసుమాలు" కృతి సమర్పణ సదస్సు

హైద్రాబాదు, ఆగస్టు 11

శ్రీ పి. శేషగిరిరావు రచించిన "వికసించని కుసుమాలు" నవలిక ఈ సాయంత్రం పాల్స్టుయోరియల్ కాలేజీలో జరిగిన సాహిత్య సదస్సునందు శ్రీ కేసరిహనుమాన్‌కు అంకితమివ్వబడింది. సభకు శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు.

రచయిత శ్రీ శేషగిరిరావు సక్సందన తాంబూలాదులతో కృతిని శ్రీ కేసరిహనుమానుకు సమర్పించారు. ఆయన తిరిగి రచయితకు దుకూలాలతో సత్కరించారు. రచయిత ప్రతిభను, పాత్రపోషణాచిత్రాలను గురించి ఉపశ్రీ, సాంబశివరావు పసంగించారు,

ఎగ్జిబిషన్ సొసైటి నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఎన్నిక

హైద్రాబాదు, ఆగస్టు 11

అఖిలభారత పారిశ్రామిక సంఘం 63-64 సంవత్సర ఎన్నికలు జరిగి నూతనాధ్యక్షులుగా రాష్ట్ర నీటిపన రులు విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఎన్నికైనారు ఉపాధ్యక్షులుగా సేల్స్‌టాక్సు అపిలేట్ ట్రిబ్యునల్ సభ్యుడు శ్రీ శంకర్ సింగ్, సంయుక్త కార్యదర్శిగా రాష్ట్ర జీవితభీమాశాఖ అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ బి. పాపయ్య, కోశాధికారిగా ఉస్మానియా బాటనీరీడర్ అబ్దుల్ జబ్బార్ ఫరూకీ ఎన్నికైనారు. పారిశ్రామికశాఖ డైరెక్టరు బి. ఎల్. ఓట్స్, డిప్యూటీ సెక్రటరీ ఎస్. కే. సేన్‌లు పదిభుత్వ నామినీలుగా కమిటీలో ఉంటారు.

గోడ్డుమరమ్మతులకు "సమర్థతా పత్రం"

హైద్రాబాదు, ఆగస్టు 11

నిన్న అఫజల్‌గంజ్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఒక డబుల్ డెక్కర్‌బస్సు గౌలిగూడా చమన్ వద్ద ఒక గుంటలో కూరుకుపోయింది.

ఆ ప్రదేశంలో రోడ్డు త్రవ్వి మట్టితో పూడ్చి వేశారు. అపి గట్టిగా చేయబడనందునవర్షానికి ఆమట్టి దిగబడి పోయి ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది.

గమనిక

కృష్ణాష్టమి సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెల్వడదని పాఠకులు గమనింప ప్రార్థన.

మేనేజర్
గోలకొండ పత్రిక

సెవెన్‌స్టార్స్ సిండికేట్ కృషి

హైద్రాబాదు, ఆగస్టు 11

సెవెన్‌స్టార్స్ సిండికేట్ వారు "నవత" అను పత్రిక నిర్వహణకు పూనుకుంటున్నారు. క్రిందటిపిలవలేని ఈ యేడుకూడా కళాశాలల నాటక పోటీలు నిర్వహించనున్నారు. సాహిత్య నాటకరంగాల్లో నిడివేట్ కార్యక్రమాల సహాయార్థం నేటి ఉదయము బషీర్‌బాగ్‌లో అన్నపూర్ణ పిక్చర్స్‌వారి "శోడికోడళ్ళు" చిత్రం ప్రదర్శించబడింది. నిర్మాత శ్రీ డి. మధుసూదనరావు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీఎల్. ఎన్. గుప్త, నగరంలోని ప్రముఖులు హాజరైనారు.

ఎం. పి. లతో ఇష్టాగోష్ఠిలో ప్రధాని వివరణ

రష్యానుండి సహాయంలభించగలదని శ్రీనెహ్రూ తెలివిడి

ప్రధాననగరాలు, పారిశ్రామిక కేంద్రాలవద్ద రాడార్ యంత్రాల స్థాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

గడచిన అక్టోబరులో దండయాత్ర ప్రారంభించినప్పటి నాటికన్న అధికంగా సరిహద్దులలో చైనా సేనలు కేంద్రీకరించబడిఉన్నందున ఒకవేళ మళ్ళీ చైనావారు దండయాత్రకే తలపెడితే వారిని వెన్నాడి తరిమికొట్టడానికి అనువైన అవసర ఏర్పాట్లన్నీ జరిగినట్లు నేడు ప్రధాని శ్రీ నెహ్రూ తెలియజేశారు. సరిహద్దు పరిస్థితుల్ని గురించి తెలుసుకొనేందుకు నేటి సాయంత్రం కొందరు ముఖ్యులైన పార్లమెంటు సభ్యులు శ్రీ నెహ్రూను కలిశారు. ఈసారి చైనా, పాకిస్థాన్‌లు రెండూ ఒకేసారి దాడి జరిపే అవకాశాలు కూడా లేకపోలేదని ప్రధాని నెహ్రూ వీరితో అన్నట్లు తెలుస్తున్నది.

ఎం. పిలు వేసిన కొన్ని ప్రశ్నలకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ చైనావారి ఉద్దేశాలు గమనించడం చాలా కష్టమనీ సిద్ధాంత విభేదాలతో స్వార్థభావము వహించివున్న రష్యనులుకూడా చైనావారి భావాలను గ్రహించలేకపోతున్నారనీ పేర్కొన్నారు. టిబెట్‌లోను, ఉత్తర సరిహద్దుల్లోనూ చైనా సేనల కేంద్రీకరణ మరో దండయాత్రకు నాందీచర్యలు కావచ్చునని లేదా భారతదేశంపై ఒత్తిడి తీసుకువచ్చే పన్నాగమైనా కావచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

తూర్పురంగంలో చైనా సేనలు మెక్‌మహాన్ రేఖకు చాలా సమీపంలోనే స్థావరాలు స్థిరపరుచుకున్నారనీ వారు వైదొలగవలసిఉన్న 20 కి.మీటర్ల ప్రాంతంలోనే ఇప్పుడు చైనా గస్తీకేంద్రాలున్నాయనీ శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

రక్షణ ఏర్పాట్లను గురించిన ఎం.పి ల ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ మళ్ళీ చైనాసేనలు మన భూభాగములో ప్రవేశిస్తే తరిమి కొట్టడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ జరిగినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వివరాలుకూడా తెలిపారట.

చైనా విమానాలు దాడిచేసే పరిస్థితుల్లో రక్షణకు అనువుగా అన్ని ప్రధాన నగరాలు పారిశ్రామిక కేంద్రాల సమీపంలో రాడార్ యంత్రాలు స్థాపించబడగలవని ప్రధాని తెలిపారని తెలుస్తున్నది.

రష్యాకు పంపబడిన భూతలింగం రాయబారవర్గం ప్రయత్నాలు సంతృప్తికరంగా సాగివచ్చాయనీ రష్యా నుండి తగుమొత్తంలో సహాయము అందగలదని తానాశిస్తున్నాననీకూడా శ్రీ నెహ్రూ చెప్పారు. బ్రిటన్ అమెరికాలు సూపర్‌సానిక్ జెట్ విమానాల సప్లయికి అంగీకరించలేదని కూడా ప్రధాని వెల్లడించారు.

శ్రీ నెహ్రూ నేడు ఎం. పి లతో ముచ్చటిస్తూ వాయిసాఫ్ అమెరికాతో ఒప్పందాన్ని గురించికూడా తెలిపారు. కొన్నివెలలుగా ఈ ఒప్పందంపై సమాలోచనలు జరిగాయనీ కాని ముసాయిదా ఒప్పందం మంత్రిమండలి పరిశీలనకురాకుండానే సంతకాలు జరుగడం జరుగరాని పనేనని శ్రీ నెహ్రూ అన్నారు, ఒప్పందంలో భారతప్రభుత్వం కోరినమార్పులకు ఇంకాజవాబు రాలేదట,

ఎం.పిలుపాకిస్థానీయులఅక్రమ ప్రవేశాలను గురించిప్రశ్నించగా అస్సాం, త్రిపురా, బెంగాల్, మణిపూర్‌లలోకి పాకిస్థానీయులు అక్రమముగా ప్రవేశించకుండా చాలాతావుల గస్తీ కేంద్రాలు ఏర్పాటయ్యాయని నెహ్రూ చెప్పారు.

ఈ సమావేశంలో రక్షణమంత్రి శ్రీ చ్యవన్‌కూడా పాల్గొని రక్షణ ఉత్పత్తివ్యవహారాలను గురించి తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులు శ్రీ హెచ్. సి. దాసప్ప, కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్‌లు కూడా హాజరయ్యారు.

నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలిసిన వారిలో ప్రతిపక్ష ప్రముఖులు శ్రీ ఎన్. ఎస్. ద్వివేది, శ్రీ హేంబారువా, శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీమతి లేలాచక్రవర్తి, శ్రీ ఆర్. ఎస్. యాదవ్, శ్రీ ఎ. బి. వాజపేయీ, ప్రొఫెసర్ రంగా, శ్రీ మాసాని, మహ్మద్ ఇస్మాయిల్ కూడాఉన్నారు

గోదావరిలో వరదలు ప్రారంభం

రాజమండ్రి, ఆగస్టు 11

ఈ యేడాది తొలిసారిగా గోదావరినదిలో వరదలు ప్రారంభమైనాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నది నీటిమట్టం కూనవరం, భద్రాచలంవద్ద పెరుగుతున్నదట.

రాజమండ్రి రైలు వంతెనవద్ద వరద నీటి మట్టం 54.5 అడుగులు, ధవళేశ్వరం ఆనకట్టపై 9.2 అడుగులుఉన్నది.

గోదావరిలో అతి తక్కువ నీటి మట్టం రైలువంతెనవద్ద 40అడుగులు, అత్యధిక వరద మట్టం 1953 ఆగస్టు 17వ తేదీన 65 అడుగులు రికార్డయి ఉంది.

కేంద్రంపైఅవిశ్వాస తీర్మాన సన్నాహాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ప్రారంభం కాబోతున్న పార్లమెంటు ఈ సమావేశంలోనే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని లేవదానికి ప్రజాసోషలిస్టుపార్టీ పార్లమెంటరీ గ్రూపు ఈ రాత్రి సమావేశమై నిర్ణయించింది. చైనా దురాక్రమణను తొలగించజాలకపోవడం, ధరలనునియంత్రించలేకపోవడం ప్రభుత్వంపై పి.ఎస్.పి. అవిశ్వాసానికి కారణాలు.

పార్లమెంటులోని కమ్యూనిస్టు గ్రూపు, జనసంఘ గ్రూపు విడివిడిగా అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించడానికి ఈవరకే నిర్ణయించాయి.

అభిశంసన తీర్మానం పార్లమెంటులో చర్చకు రావడానికి కనీస పక్షం 51 మంది బలమైనా అవసరం. అందుకని అన్ని పక్షాలూ కలిసి ఒకే అభిశంసన తీర్మానం తెచ్చే విషయం ఆలోచించడానికి రేపు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలన్నీ సమావేశం కాబోతున్నాయి.

రక్షణ నిధి నుండి 28 కోట్లవ్యయం

27 కోట్లకుపైగా ధనంతో రక్షణ పరికరాలు కొనేందుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

దేశంలో సేకరించబడిన జాతీయ రక్షణనిధి నుండి ఖర్చుపెట్టడానికి ఆమోదింపబడిన 28 కోట్ల ధనంలో 27 కోట్ల 27 లక్షల రూపాయలు దేశరక్షణ దళాలకు అవసరమైన పరికరాలు కొనడానికి, మిగిలినధనంలో 35 లక్షలు సేనలకు వారికుటుంబాల సంక్షేమానికి వెచ్చించడానికి నిర్ణయింప బడింది.

జాతీయ రక్షణ నిధి సమితి నిర్ణయాలను జరిగిన యీ కేటాయింపులను గూర్చి ప్రధాని కార్యాలయం నుండి నేడొక ప్రకటన వెల్వడింది.

రక్షణ నిధి సేకరణకు, జవాన్ల కుటుంబాల సంక్షేమానికి రాష్ట్రాల్లో కొంతధనం వెచ్చించ బడిందికూడా అయితే ఆ మొత్తం ఎంతో ఇంకా తెలియరాలేదు.

జాతీయ రక్షణ నిధి నిమిత్తం విరాళాలుగా యివ్వబడిన బంగారం, ఆభరణాల విషయమై గ్వాలియర్ మహారాణి విజయరాజేస్కిండియా అధ్యక్షతన ఏర్పాటైన సంఘం కొన్ని నిర్ణయాలు గైకొన్నది. నిధికి వచ్చిన ఆభరణాలను సరానికిపైగా ఈ సంఘము ఇప్పటికి పరిశీలించింది. సంతృప్తికరమైన ఏర్పాట్లు జరిగితే వీటిలో కొన్ని ఆభరణాలను అమ్మకానికి విదేశాలకు పంపాలనీ లేదా విదేశస్తులు మోజుపడగల ఆభరణాలను మన దేశంలోనే విదేశీ పర్యటకులకు విదేశీ మారక ద్రవ్యానికయి అమ్మాలని సిఫార్సు చేయబడింది. మ్యూజియములో ఉంచదగిన ఆభరణాలు కొన్ని మ్యూజియంలకు అమ్మబడుతాయి. మిగిలిన ఆభరణాలన్నీ కరగబెట్టి అందులోని బంగారాన్ని అంతర్జాతీయ ధరకు ప్రభుత్వం రక్షణనిధి భాండాగారానికి తన బంగారం నిల్వలకు జమచేస్తుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సభ్యరాజ్యంగా భారత ప్రభుత్వం బంగారాన్ని అంతర్జాతీయ ధరకు మించిన ధరకు కొనే వీలులేదు.

బొంబాయి అంతటా నిషేధాజ్ఞలు

మున్సిపల్ కార్మికుల సమ్మె నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 11

రేపు ఉదయం 6 గంటల నుండి గ్రేటర్ బొంబాయి ప్రాంతమంతటా నిషేధాజ్ఞలను అమలుపరుస్తూ నగర పోలీసు కమిషనర్ ఈ రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధాజ్ఞలు రెండు దినాలు అమల్లో ఉంటాయి.

నేటి అర్ధరాత్రి నుండి బొంబాయి మున్సిపల్ కార్మికులు సమ్మె ప్రారంభించడానికి నిర్ణయించిన పరిస్థితుల్లో ఈ నిషేధాజ్ఞలు జారీ అయినాయి. తమ కరువుభృతిలో 25 శాతము పెంచి పుచ్చు సాధించుకోడానికిమున్సిపల్ కార్మికులు సమ్మెకు తలపెట్టారు.

భారవ రక్షణ సంబంధపల కేంద్ర మున్సిపల్ సర్వీసుల్ని అత్యవసర సర్వీసులుగా పేర్కొంటూ ఆరు వారాల నోటీసుఇవ్వనిదే మున్సిపల్ కార్మికులు సమ్మె చేయరాదని నిన్ననే మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు లిచ్చింది.

స్టీఫెన్‌వార్డ్ స్నేహితుని ఆత్మహత్యాప్రయత్నం

ఆక్స్‌ఫర్డు, ఆగస్టు 11

ప్రొఫూమో-కీలర్ ప్రణయోదంతం ద్వారా రచ్చకెక్కి ఆత్మహత్య చేసుకున్న డా॥ స్టీఫెన్ వార్డు స్నేహితుడు జోవేక్ (39 అను నాతడు కూడా మత్తుమందు అధికముగా స్వీకరించినందున ప్రమాదస్థితిలో నిన్న ఆసుపత్రికి చేర్చబడ్డాడు. నేడీతనిని ఆసుపత్రి నుండి విడుదల చేసినట్లు కూడా తెలిసింది. ఈతడు కేవలం జూరం పీడ బాధికే వ్యక్తి అట. డా॥ వార్డు నిర్దోషిగాయిజువచేసే సాక్షాలు తనవద్ద ఉన్నట్లాతడు గత గురువారం నాడు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడుకూడా.

జడ్చెర్లలో గ్రంథ చోరుడు

జడ్చెర్ల, ఆగస్టు 11

స్థానిక జవహర్ గ్రంథాలయము తాళములీసివేసి లోనిపుస్తకాల అల్మారా తాళముకూడా పగులగొట్టి దాదాపు 800 పైగా గ్రంథములను, ఆరుమాసముల దినపత్రికలను ఎవ్వరో దొంగిలించినారు.

రాజీనామా లివ్వడానికి మైసూరు, కేరళ, అస్సాం ముఖ్యమంత్రులసంసిద్ధత

బెంగుళూరు, ఆగస్టు 11

నిన్నటి ఎ. ఐ. సి. సి. తీర్మానం ప్రకారం పదవులనుండి వైదొలగడానికి సిద్ధపడి రాజీనామా లివ్వదలిచిన ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులందు ఎవరి రాజీనామాలామోదించవలసినదీ 2వ తేదీనాటికి శ్రీ నెహ్రూ నిర్ణయిస్తారని నేడు ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అన్నారు.

కామరాజ్ ప్రణాళిక పరికారం తనతో పాటు పలువురు ముఖ్యమంత్రులు కేంద్రమంత్రులూ రాజీనామాలు శ్రీ నెహ్రూకు అందజేసినట్లు కూడా శ్రీ నిజలింగప్ప విలేఖరులకు తెలిపారు పదవులువదలి రాజీనామా లివ్వడానికి సిద్ధముగాలంతా సిద్ధమైనందున అవసర వాతావరణం ఏర్పడగలదనీ కాంగ్రెసు వారు కేవలము పదవులను అంటిపెట్టుకొని ఉండడానికే తాపత్రయపడడం లేదని, ప్రజాసేవకు కూడా ఇంకాకాంగ్రెసు వారు సిద్ధంగానే ఉన్నారని ఋజువుకాగలదనీ ఆయన అన్నారు.

రాజీనామాలు మొదటి సర్వులు. అనంతరం కాంగ్రెసు సంస్థ నాశనం కావాలి. కాంగ్రెసు వాదులపై అవినీతి ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ విచారం జరగాలని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఢిల్లీనుండి తిరిగివచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ కూడా నేడు త్రివేండ్రం విమానాశ్రయములో విలేఖరులతో మాట్లాడుతూ తానుకూడా రాజీనామాకు సిద్ధమేననీ ముఖ్యమంత్రిత్వమైనా పార్టీలో సేవాపదవిఅయినా తనకొక్కటే ననీ అన్నారు. ఏ యే కాంగ్రెసు మంత్రులు రాజీనామా లివ్వాల్సినదీ త్వరలో తెల్పబడుతుందనీ, రాష్ట్రాలన్నింటి పరిస్థితులూ క్షుణ్ణంగా పరిశీలించి ఈ నిర్ణయాలు జరగాల్సి ఉందనీ ఆయన ప్రస్తావించారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విమలా ప్రసాద్ చాలిహాకూడా తానుకూడా సంస్థ సేవకు సన్నద్ధంగా ఉన్నానని పేర్కొంటూ ప్రధాని నెహ్రూకు ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అభినందిస్తూ తంతివార్తాద్వారా తన రాజీనామా సంకల్పాన్ని తెలియబడిచారు.

బొంబాయిలో నాల్గంతస్తుల మేడకూలి 8 మంది మృతి

బొంబాయి, ఆగస్టు 11

బొంబాయి నగరంలోని బైకుల్లా ప్రాంతమందు ఇటీవలగా కురుస్తున్న తీవ్ర వర్షాల ఫలితంగా నాల్గంతస్తుల మేడ ఒకటి నేడు కూలి పోగా 8 మంది చనిపోయారు. 7గురు గాయపడ్డారు.

నేటితెల్లవారు జామున అందరూ నిద్రిస్తున్న సమయంలో 3-45లకు భవనం కూలింది. ఈ శబ్దానికి పిల్లలు-పెద్దల ఆక్రందనలకు చుట్టుపట్ల వారు లేచారు భవనంలో ఉన్న కాపరాలవారి వస్తు సామగ్రితో సహా కలప, గోడలు, ఇటుకలు గుట్టలుపడి అందుండి తప్పించుకుందామని ఇరుకు బైటికి గాయాలతో పారిపోయి వచ్చారు. ఈ భవనం ఉన్న ప్రాంతమంతా వర్షాలకు జలమయమైంది.

చనిపోయిన వారిలో ఇద్దరు పురుషులు, ఒకస్త్రీ, 5 గురు పిల్లలు ఉన్నారు. గాయపడినవారిలో ఇరువురి పరిస్థితి ఆందోళన కరంగాఉంది.

నగరంలో ఈ వారంలో ఇది రెండో ప్రమాదం. ఆగస్టు 5న ఓపేరా హౌస్ వద్ద ఒక భవనం కూలి ఇరువురు చనిపోయారు, ముగ్గురు గాయపడ్డారు,

నిన్నటి నుండి బొంబాయిలో సంభవ వృష్టి కురిసి నేడు విమానాశ్రయం కూడా బస్సు రవాణాలన్నీ అస్తవ్యస్తమై నిలిచి పోయాయి.

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం
పరిమితమైన స్టాకు
10 శాతం నుంచి 25 శాతం వరకు
ఆగస్టు 15వ తేదివరకు మాత్రమే
బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరంపట్టు చీరలు, గద్వాల, వరయూరు, సేలం, మధుర, కోయంబత్తూరు మొదలగు అన్ని విధములచేనేత చీరలపై
బెజుగం వెంకయ్య
(B. VENKIAH)
రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ :: ఫోన్: 72848.

శ్రీ సంజీవరెడ్డి మాత్రం పదవినుండి వైదొలగరాదు

కొందరైనా సమర్థులైన పరిపాలకులు ఉండాలని డా॥చెన్నారెడ్డి ప్రకటన

హైద్రాబాదు, ఆగస్టు 11

ముఖ్యమంత్రులతో సహా సీనియర్ కాంగ్రెసు మంత్రులు రాజీనామాలు చేసి కాంగ్రెసు సంస్థకు సేవ చేయాలన్న ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని ఆహ్వానిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి పరిపాలనాయంత్రాంగం ఒడుదుడుకులు లేకుండా సాగిపోయే నిమిత్తం సమర్థులైన పరిపాలకులుగా ఉన్న కొందరి యీ తీర్మానాన్ని వర్తింపజేయరాదని అభిప్రాయం వెల్లడించారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానం ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి కొందరు ప్రధాన నాయకులు సంస్థకు తమను పునరంకితం చేసుకోడం వంటిదని డా॥ చెన్నారెడ్డి అన్నారు. ఇప్పటికే పలువురునాయకులుపదవులు విడిచి సంస్థకు సేవ చేయడానికి సన్నద్ధత తెలిపినందుకాయన హర్షంవెల్లడించారు. కాని రాష్ట్రాల్లోను, కేంద్రంలోను కూడా సమర్థులైన పరిపాలకులుగా నున్నవారు మాత్రం పదవుల నుండి వైదొలగరాదని ఆయనసూచించారు.

ఆంధ్రప్రదేశ్ విషయం ప్రస్తావించిడా॥ చెన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా రాజీనామా చేసి సంస్థలో పనిచేయడానికి ఉద్యుక్తులైనారనీ ఇప్పటికే ఆయన రెండు సార్లు పదవిని త్యజించి సంస్థకు సేవచేసినవారనీ ఒకసారి ఆయన ఎ.పి.సి.సి. అధ్యక్షతను మరోసారి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షతను నిర్వహించారనీ ఇప్పుడు రాష్ట్ర పరిపాలనా క్షేమం దృష్ట్యా ఆయన పదవిలోనే ఉండడం మంచిదనీ తన ప్రకటనలో వివరించారు.

మేనేజర్ శ్రీ ఎ. చెలువరాజ్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పాఠసంబంధాధికారి శ్రీ పి.వి. రామకృష్ణారావు, అసిస్టెంటు లేబర్ కమిషనర్ శ్రీ ఎం. అన్సారీ, ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డిప్యూటీ డైరెక్టర్ డా॥ పి. శేషగిరిరావు. ఎడ్యుకేషనల్ రిసెర్చి సొసయిటీ ప్రధాన కార్యదర్శి డా॥ వి. రుక్మారావు, లేబర్ ఇన్స్పెక్టర్ శ్రీ మోహన్ ప్రసాద్, కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ లెక్చరర్ శ్రీ సి. ఎస్. సుబ్బారావు, భారత్ సేవక్ సమాజ్‌కు చెందిన శ్రీ ఎన్. నారాదాస్, అజంజాహిమిల్స్ ఉద్యోగి శ్రీ జె. ఎల్. నరసింహారావు, శ్రీమతి స్వరాజ్ గోపాలకృష్ణ, కుమారి రాజమణి.

ఫన్ డాక్టర్ (శ్రీ) వి. చంద్రశేఖర్ అల్పాహారవిందు చేశారు.

నిన్న ప్రత్యేకాహ్వానితుల సమక్షములో డా॥ చంద్రశేఖర్ చిత్రవిన్యాస ధారణ ప్రదర్శన జరిపారు.

నాటకవైజ్ఞానిక సమితి ఆధ్వర్యాన నాటకవైజ్ఞానిక సప్తాహం సెప్టెంబరు 2 నుండి వైఎంసిఏలో నిర్వహించబడగలదని తెలుస్తున్నది.

రాష్ట్ర నాటక వైజ్ఞానిక సమితి ఏర్పాటు

నగరంలోని అధికారులు, పెద్దల ఎన్నిక

హైద్రాబాద్, ఆగస్టు 11

రాష్ట్రంలో నాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి రాష్ట్ర స్థాయిని ఒక సంఘం ఏర్పాటు చేయాలని గుర్తు వారంనాడు వైఎంసిఏలో జరిగిన నాటక వైజ్ఞానిక సమితి ప్రథమ సమావేశంలో నిర్ణయించబడింది. నియమావళి రచనకు 5 గురితో ఉప సంఘము ఏర్పాటైంది కూడా.

రాష్ట్ర నాటక వైజ్ఞానిక సమితికి ఈ దిగువ వారు ఎన్నికైనారు:

వాణిజ్య పరిశ్రమలశాఖ సంయుక్త కార్యదర్శి ప్రజయతి శ్రీరామమూర్తి, వజీర్ సుల్తాన్ కంపెనీ కార్మిక సంఘ మాధికారి శ్రీ వి. గోపాలకృష్ణ, సేల్స్‌టాక్సు ట్రిబ్యునల్ సభ్యుడు శ్రీ డి.ఆర్. దాస్, పూర్ణాపిక్చర్స్ శ్రీ ఎ. రాజేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పాఠసంబంధాధికారి శ్రీ పి.వి. రామకృష్ణారావు, అసిస్టెంటు లేబర్ కమిషనర్ శ్రీ ఎం. అన్సారీ, ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డిప్యూటీ డైరెక్టర్ డా॥ పి. శేషగిరిరావు. ఎడ్యుకేషనల్ రిసెర్చి సొసయిటీ ప్రధాన కార్యదర్శి డా॥ వి. రుక్మారావు, లేబర్ ఇన్స్పెక్టర్ శ్రీ మోహన్ ప్రసాద్, కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ లెక్చరర్ శ్రీ సి. ఎస్. సుబ్బారావు, భారత్ సేవక్ సమాజ్‌కు చెందిన శ్రీ ఎన్. నారాదాస్, అజంజాహిమిల్స్ ఉద్యోగి శ్రీ జె. ఎల్. నరసింహారావు, శ్రీమతి స్వరాజ్ గోపాలకృష్ణ, కుమారి రాజమణి.

ఫన్ డాక్టర్ (శ్రీ) వి. చంద్రశేఖర్ అల్పాహారవిందు చేశారు.

నిన్న ప్రత్యేకాహ్వానితుల సమక్షములో డా॥ చంద్రశేఖర్ చిత్రవిన్యాస ధారణ ప్రదర్శన జరిపారు.

నాటకవైజ్ఞానిక సమితి ఆధ్వర్యాన నాటకవైజ్ఞానిక సప్తాహం సెప్టెంబరు 2 నుండి వైఎంసిఏలో నిర్వహించబడగలదని తెలుస్తున్నది.

సరసమైన భార్యల మీద
కంటికగుపించని
డార్లింగ్
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రెస్సర్స్

కొలతలు, తూనికల కంట్రోలర్ల సమావేశం

వాడకందార్ల ప్రయోజనాల రక్షణకు చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

సరుకుల ధరలు కేర్లు,మణుగులు రద్దు చేసిన యితర యూనిట్ల పరంగావుంటే శిక్షార్హమైన నేరమనీ, దేశమంతటాచట్ట సమ్మతమైన మెట్రిక్ పద్ధతి ఒక్కటే వున్నదనీ, కేర్లు, మణుగుల యూనిట్లలో ధరలు ప్రకటించినా కూడా నేరంగా పరిగణించి తీసుకోదగు చర్యలు నిర్ణయించాలనీ కొలతలు, తూనికల కంట్రోలర్ల సమ సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం యిక్కడ ఇటీవల సమాప్తమైంది.

కొన్ని ప్రాంతాలలో పాత యూనిట్లలో సరుకులు విక్రయం జరుగుతున్నందున ఆ రీత్యా వాడకందార్లకు కలుగుతున్న నష్టాన్ని నివారించడానికి పై నిర్ణయం చేయబడింది.

అనేక రాష్ట్రాలలోనూ, యూనియన్ ప్రాంతాలలోను, కొలతలు, తూనికల శాఖ ఖర్చు అనుకున్న దానికంటె పెరిగిపోయిందనీ, 1965 నాటికి ఆ రీత్యా వస్తున్న ఆదాయం ఆ శాఖ ఖర్చుకు సరిపోగలదని ఆశిస్తున్నామనీ ఈ సమావేశం అభిప్రాయపడింది.

ఆ శాఖ తాలూకు క్షేత్ర ఉద్యోగులకు శిక్షణ కోర్సులు ఏర్పాటుచేసే విషయం ఆలోచనలో వుంది. ఈ శాఖ క్రింద పనిచేయడానికి కొత్తగా నియమింపబడే ప్రతి ఇన్స్పెక్టర్ విధిగా శాస్త్ర పట్టభద్రుడై వుండాలి. వారికి కూడా శిక్షణ యిస్తారు. ఈ సంఘం శిక్షణ కోర్సు తాలూకు పాఠ్య విషయాలను, శిక్షణ గడువు గురించి పరిశీలిస్తుంది.

హైదరాబాదు నుండి మచిలీపట్టణానికి రాత్రిబస్సు

ఆగస్టు 15 నుండి ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 11

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్ 15వఆగస్టునుండి కొత్తగా రాత్రిపూట ఒక ఎక్స్ప్రెస్ బస్సుసర్వీసు ప్రారంభిస్తున్నది. ఈ బస్సు హైదరాబాదు నుండి బయల్దేరి జగ్గయ్యపేట, విజయవాడ, పామర్రు, గుడివాడలమీదుగా మచిలీపట్టణం చేరుకుంటుంది. గుడివాడ వెళ్ళటంలో కొంత తిరుగుడు ప్రయాణం తగిలినా హైదరాబాదు నుండి నేరుగా మచిలీపట్టణం వెళ్ళే ప్రయాణీకులకు అదనపు చార్జీలేమీ తగలనట్లుగా కార్పొరేషన్ నిర్ణయించింది.

ఈ రాత్రి ఎక్స్ప్రెస్ హైదరాబాదు నుండి సాయంత్రం 8 గంటలకు బయల్దేరి ఉదయం 6-30కి మచిలీపట్టణం చేరుకుంటుంది, జగ్గయ్యపేట, గుడివాడలలో అరగంటసేపు విశ్రాంతి తీసుకుంటుంది. మచిలీపట్టణం నుండి హైదరాబాదుకు తిరుగుప్రయాణంలో బస్సు సాయంత్రం 8 గంటలకు బయల్దేరి హైదరాబాదుకు 6-30 ఉదయం చేరుతుంది. హైదరాబాద్, జగ్గయ్యపేట, విజయవాడ, పామర్రు, గుడివాడ, మచిలీపట్టణములలో అడ్వాన్సు బుకింగులు ఏర్పాటు చేయబడ్డాయి. హైదరాబాదు నుండి మచిలీపట్టణము ఛార్జీ రూ. 12.00 హైద్రాబాద్, గుడివాడలమధ్య ఛార్జీ రూ. 11.60 ఉంటుంది.

సాలార్‌జంగ్ ఎస్టేట్ రిసీవర్ - కమ్-కమీషనర్ ఉత్తరువు ప్రకారం

వేలం అమ్మకం

కీ॥శే॥ నవాబ్ సాలార్‌జంగ్ బహదూర్ సేకరించిన వస్తువుల

లేటీ నవాబ్, దివాన్ దేవిడి, సిటీప్యాలెస్ నందు

22-8-1963

ఉ॥ 10-30 వ వేలం

కొద్దిగా వున్న అసలైన ముత్యములు, రజితపాత్రలు ఇతర వస్తువులు దంతపు పిడులు మరియు జెడితో గల బాకులు, అలమరాలు, కొయ్య ఫర్నిచర్, బరన్ సేఫ్స్, స్టీల్ అలమరాలు, రేడియోలు, కొద్ది ఆయుధములు గలవు.

ఆగస్టు 21 బుధవారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్: ఫోన్: 44111.

పెద్దకథ

అనుబంధాలు

సుజనకుమారి

(ఆగస్టు 4వ తేదీ ఆదివారం సంచిక తరువాయి)

రకరకాల అలంకరణలతో నిండి వుండి ఆ హాలు మధ్యలో నాలుగు సోఫాలువున్నాయి. సోఫాల మధ్యవున్న గుండ్రని బల్లపై గాజుకుండవుంది. అందు వాడిన గులాబిపూలు వున్నాయి. అవి అందువంచి ఎన్ని రోజులైందో. హాలు గోడలకు ఎన్నో రకాల ఫొటోలు వున్నాయి. అక్కడక్కడా ప్రఖ్యాత చిత్రకారులు గీచిన తైలవర్ణ చిత్రాలు కొన్ని వున్నాయి. నాలుగువైపులా నాలుగు బీరువాలున్నాయి. బీరువాలలో రకరకాల పిల్లల బొమ్మలూ, ఆట వస్తువులూ, పుస్తకాలు వున్నాయి. ఒకప్రక్కగా చిన్న సైకిలూ, చిన్నకారూ వుంది. కిటికీలకూ, ద్వారాలకు అందమైన కర్టెనులు వున్నాయి. ఒకప్రక్కగా మెట్లున్నాయి. గోడలకు వేసిన మబ్బురంగు కలరు, అక్కడక్కడా వున్న ఆయిల్ పెయింటింగ్సు ఎంతో ఆకర్షణీయంగా వున్నాయి. హాలులో ఒక పెద్దఫానూ, రకరకాల డోములతో కూడిన బల్బులూ, రెండు మెర్క్యురీలైట్లు, ఒకటేబిల్ ఫానూవున్నాయి. వాటి కాంతిలో ఆ శాంతి భవన్ దేవేంద్ర భవనంలా వుంది. ఇంత అందంగా వున్న ఆ శాంతి భవనంలో శాంతి లోపించినట్లయింది శర్మ మనస్సుకు.

ఇంతలో ఆడుగులు చప్పుడు విని పించి అటు తిరిగాడు. దాదాపు 35 సం॥ లున్న ఒక స్త్రీ కాఫీ గ్లాసుతో అక్కడకు వచ్చింది. సుశీలంటే యీమేనన్నమాట అనుకున్నాడు శర్మ.

కాఫీ గ్లాసును గోవిందరావుకు అందిస్తూ శర్మవంక చూచి ఆశ్చర్యంతో సోఫాలో కూర్చుని శర్మవంక చూస్తూ వుండిపోయింది. ఎందుకో ఆమె హృదయంలో ఆనందం కట్టలు తెంచిన ఏరులా ప్రవహించింది. ఆమె మనోవీధిలో కొడుకు మెదిలాడు. ఇతను కూడా అచ్చు తన కొడుకులాగానే వున్నాడు. తనకొడుకే యీరూపంలో వచ్చాడా యిక్కడకు. ఎందుకో ఆమెకు శర్మమీద ఎనలేని అభిమానమూ, ప్రేమా కలిగింది. భర్తవంక సాలోచనగాచూస్తూ "ఏమండీ! ఎవరీ అబ్బాయి!" అని అడిగింది మెల్లగా తేరుకుని.

....

"శర్మ...."అంటూ రైల్లో జరిగిన సంఘటనను వివరిస్తూ, శర్మ అనుభవించిన బాధలూ, అతని పూర్వ చరిత్ర అంతా వివరించాడు.

"సుశీ! యిన్ని రోజులుగా బావురుమంటున్న యీశాంతిభవన్ యీనాటి నుండీ కళకళలాడుతుంది. శాంతి లేని మనకు శాంతికలుగుతుంది. నీదుఃఖాన్ని పోగొట్టటానికి యితన్ని తీసుకొచ్చాను. కొడుకుకోసం తాపత్రయ పడుతున్నావుకదూ! యిదిగో నీకొడుకు. ఇతన్ని మనం పెంచుకుందాం. శర్మ కథనంతా వినేసరికి నాకు జాలీ, అభిమానమూ కలిగింది. అప్పుడూ నీవూ గుర్తుకు వచ్చావు. వెంటనే యితడిని యిక్కడకు తీసుకువచ్చాను .... అన్నాడు గోవిందరావు కాఫీ గ్లాసును బల్లపై వుంచుతూ.

"బాబూ! యిటురా!" అంది శర్మవంక చూస్తూ. మెల్లగా అడుగులు వేస్తూ ఆమె దగ్గరకు నడిచాడు శర్మ. గట్టిగా గుండెలకు అదుముకుంది ఆ మె. ఆ మె కంటి నుండి ఆనందబాష్పాలు శర్మతలపై పడ్డాయి. ఆ మె ఆనందం అవధులు దాటింది.

ఏమిటీ అనుభూతి? నాలుగేళ్ళక్రితం తను పొంది పోగొట్టుకొన్న ఆ నందాన్ని మళ్ళీ తిరిగి యీనాడు పొందగలిగాడు. ఈ నాల్గు సంవత్సరాలలో నూతను ఎన్నో బాధలు పడ్డాడు. నాలుగేళ్ళక్రితం తను పోగొట్టుకున్న అమ్మను తిరిగి సంపాదించుకున్నా నా అనిపించింది శర్మ మనస్సుకు. లేక అమ్మే తన బాధలను పోగొట్టడానికి యీ రూపంగా వచ్చిందా! నిజంగా- ఈమె తనతల్లిలాగానే వుంది!

తల్లివిషయం జ్ఞప్తికి రాంగానే శర్మ సుసీలను గట్టిగా కౌగిలించుకుని గుండెల్లో తలదాచుకుని పెల్లుబుకుతున్న దుఃఖాన్ని ఆపుకోలేక ఏడుస్తూ "అమ్మా!"అంటూ కేకవేశాడుగట్టిగా.

అమ్మా! అన్నకేక నోరారావిని ఎన్నిరోజులైందో ఆమెకు శర్మని మరింతగ గట్టిగా హృదయానికి హత్తుకుంది.

ఈ దృశ్యాన్ని చూస్తున్న గోవిందరావుకు కళ్ళు చెమర్చినై. యిన్ని రోజులూ దుఃఖంతో నిండినమనస్సుతో వున్న సుసీలముఖంపై ఆనందంచూపే సరికి మాతృప్రేమ ఎంతగొప్పదీ అనుకుని పైకండువాతో కళ్లు తుడుచుకున్నాడు.

అలా వారెంతసేపు వున్నారో వారికే తెలియదు. కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి.

మహాసాగరంలో కొట్టుకుపోతున్న వాడికి తాను వొడ్డుకు చేరటానికి అనువైన దేదైనాలభిస్తే ఎంత ఆనందిస్తాడో అలాగే-దుఃఖసాగరంలో ఈదుతున్న వీరికి ఆనందాన్ని కలుగజేయటానికి శర్మ లభించాడు.

విశ్వజ్ఞాన్ని చీలుస్తూ "సుసీ! శర్మకు నీళ్లుపోసి, మంచిగుడ్డలుతొడిగి, అన్నం పెట్టు. చాలా బడలికగా వున్నాడు. యింతవరకు అన్నం తిన్నాడోలేదో." అన్నాడు గోవిందరావు.

సుసీల తన పైటచెంగుతో శర్మ కళ్ళుతుడిచి తనకళ్ళను తుడుచుకుంది. "రామయ్య!"

"అమ్మగారూ....!" అంటూవచ్చాడు అంతవరకూ బైటనిలబడి యీ దృశ్యాన్నంతా చూచినరామయ్య కళ్ళు తుడుచుకుంటూ.

"చినబాబును తీసుకువెళ్ళి నీళ్ళు పొయ్యి....వద్దులే... నేనేపోస్తాను...." అంటూ శర్మను తనతో తీసుకుపోయింది.

తనే నీళ్ళుపోసింది....తనే చొక్కాలాగు తొడిగింది. అన్నంముద్దలుచేసి తనే నోటికందించింది....చివరకు తన ప్రక్కలోనే శర్మను పడుకోపెట్టుకుంది.

మర్నాడుతన స్కూలులో జేరాడు అంతవరకూ ముళ్ళకంచెల్లో, ఎగుడుదిగుడు బాటల్లో యిరుకుసందుల్లో, రాళ్ళు, రప్పలపై నడుస్తున్న తనజీవితం యికనుండి నిశ్చింతంగా, హాయిగా, సంతోషంగా, చలనము లేకుండా నడుస్తుందికాబోలు ననుకున్నాడు శర్మ.

అక్కడి వాతావరణం మొదట క్రొత్తగావున్నా పోనుపోనూపాతబడిపోయింది.

తనను సుసీల ఒక్కక్షణంకూడా విడిచివుండేదికాదు. తనకు ఏది కావలసినా నిమిషాలమీద తెప్పించేది. అప్పుడప్పుడూ కారుమీద షికార్లకు, సినిమాలకూ పోయేవారు.

తను తప్పకుండా ప్రతిపరీక్షలోనూ ప్యాసవుతుండేవాడు. ప్యాసయినప్పుడల్లా తను సుసీలదగ్గరకుపోయి "అమ్మా! నేను పరీక్షప్యాసయినాను" అని చెప్పేవాడు. నువ్వు ప్యాసవకపోతే ఎవరు ప్యాసవుతారురా నా బంగారుకొండవుకదూ. నాచిట్టితండ్రివికదూ"అంటూ తనమీద ముద్దులవర్షం కురిపించేది.

ఏ విఘ్నమూ జరుగకుండా యీ విధంగా మూడుసంవత్సరాలు గడిచాయి.

ఆరోజే ఎస్. ఎస్. ఎల్. సి రిజల్టు పేపరులో పడ్డాయి. తను అందులో ప్యాసయ్యాడు. వెంటనే యింటికిపరుగెత్తాడు.

గోవిందరావు, సుసీలా కుర్చీలలో కూర్చుని కాఫీ త్రాగుతున్నారు. రామయ్య ప్రక్కన నిలబడివున్నాడు.

"అమ్మా!.... నేను ప్యాసయ్యానమ్మా ఎస్.ఎస్.ఎల్.సీ" అన్నాడు.

"నిజంగానా బాబూ!" అన్నాడు రామయ్య.

"అవును....తాతా!" నిజంగా ప్యాసయ్యాను. యివాళ్ళే పేపర్లో పడ్డాయి. మనయింటికి యింకాపేపరు రాలేదా...." అన్నాడు ఆనందంతో శర్మ.

"మా బాబే!...."అని అమ్మ ముద్దుపెట్టుకుంది. "రామయ్యా! వంటమని పితోచెప్పు మంచి-మంచి పిండివంటలు చేయుమని....అందులో మా బాబుకు యిష్టమయినవే చేయమను. ఏమండీ మనబాబుకు మంచి చొక్కా లాగూ కుట్టించాలి యివ్వాళ"అంది సుసీల.

"యింకా లాగూలెలా తొడుగనమ్మా. ఈతడవ కాలేజీలో చేరేటప్పుడు పాంట్లు కుట్టించాలి. మరి కాలేజీలో అవి వేసుకువెళ్ళకపోతే అందరూ నవ్వుతారు" అన్నాడు తను బిక్కముఖంవేస్తూ.

"అలాగే....అన్నాడు గోవిందరావు అంతవరకూ ఏమీ మాట్లాడినివాడల్లా.

తరువాత కాలేజీలోచేరాడు. కష్టపడి చదివి పి. యు. సీ ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు. నాన్న ఒక వాచీ ప్రజెంటేషన్‌గా యిచ్చాడు. బి.ఎస్‌సి. లో చేరాడు.

ఈ నాలుగు సంవత్సరాలలోనూ అప్పుడప్పుడు మామయ్య, కస్తూరి గుర్తుకువచ్చి మనస్సులో ఒకవిధమైన బాధగా వుండేది. ఒకసారి వెళ్ళిచూస్తే బాగుండుననుకున్నాడు. తను యింటి నుండివచ్చి నాలుగు సంవత్సరాలైంది మామయ్య అప్పుడు తాలూకా గుమాస్తాగా వున్నాడు. అక్కడనుండి ట్రాన్స్ఫర్ అయివుంటుంది. తన కిప్పుడు 17 సంవత్సరాలు. అంటే కస్తూరికి 18 సంవత్సరాలన్నమాట. చాలా మారివుంటుంది. తను గుర్తుండడు బహుశా.

పి. యు. సి. చదువుతున్నప్పుడే కాలేజీలో తను క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు....కాలేజీలో జరిగిన పోటీలలో తను ప్రథముడుగా వచ్చాడు.

మూడు సంవత్సరాలు యిట్టే గడిచాయి. తాను బి.ఎస్‌సి. కాలేజీ ఫస్టుగా వచ్చాడు. అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీ తమకాలేజీ గెలుపొందుటకు తానే ముఖ్యకారకుడు, తన ఆటను మెచ్చుకుని ప్రిన్స్‌పాల్ గారు తనకు ఒక గోల్డుమెడల్‌ను బహుమతిగా యిచ్చారు.

తను కాలేజీ ఫస్టున ప్యాసయినందుకు నాన్నగారు స్లిమత్ కారు కొని పెట్టారు. అమ్మ ఎంతో ఆనందపడింది.

ఈ మధ్యలో నాన్నగారికివున్న రెండు బట్టలమిల్లులూ ఎంతో అభివృద్ధిచెంది, గొప్ప లాభాలువచ్చినై. అవి తనువచ్చినతరువాతే అభివృద్ధి చెందాయని యిట్లో అందరూ తనను అదివరకుకంటే మరింతగా ఆదరంగా చూచేవారు. నాన్నగారు తన పేరుమీద యింకొక క్రొత్త మిల్లు కూడా కట్టించారు. అది కూడా ఒక సంవత్సరంలో బాగా అభివృద్ధి చెందింది.

తను క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా ఇండియాలో జరిగిన అన్ని టెస్టు పోటీలలోనూ ఆడాడు .... బాగా పొందగలిగాడు పేరును.

మద్రాసులో జరిగిన పోటీకి నాన్నగారూ, అమ్మవచ్చి చూశారు. పోటీ అయిన తరువాత నాన్నా, అమ్మా తనన్ను కౌగలించుకుని ఆనందంతోఉప్పిత్తబ్బిబ్బయ్యారు.

తమ అప్పటికే ఎం.ఎస్‌సి.లో చేరాడు. యీ క్రికెట్టు గొడవల్లో కొంచెం చదువుకుంటుపడ్డా పరీక్ష రోజులలో బాగా చదివాడు. రిజల్టులో తనకు ఫస్టుక్లాసు వచ్చిందని తెలిసి ఎంతో సంబరపడ్డాడు.

చదువు పూర్తయిన దగ్గరనుండి మద్రాసులోని రెండు మిల్లుల మానేజ్‌మెంటుచేస్తూ అక్కడేవుండిపోయాడు.

తరువాత జరిగిన విషయాలన్నీ పాఠకులకు విదితమేగా!....

4

జ్ఞాపకాలస్మృతిలోనికివచ్చాడుశర్మ. సిగరెట్ వెలిగించి పైకి చూశాడు. 9-30 అయింది. మళ్ళీ ఆలోచనలో పడ్డాడు.

తను యింటినుండి పారిపోయివచ్చి అప్పుడే 10 సంవత్సరాలైంది. మామయ్య యిప్పుడు తాసిల్‌దార్‌వరకూ ప్రమోట్ అయివుండవచ్చు. అప్పటి పరిస్థితికంటే యిప్పుడు మెరుగుగా వుండే వుంటుంది.

కస్తూరికి యిప్పుడు 18 సంవత్సరాలు వుంటాయి. నిండు యవ్వనంలో వుంటుంది.

ఈ కస్తూరి తన కస్తూరేనా! ఏమో! కస్తూరి పేరుకల వాళ్లు యీలోకంలో ఎంతోమంది వుంటారు. వారిలో యీ కస్తూరి తన కస్తూరే అని ఎల్లా చెప్పగలడు-ఎలా అనుకోగలడు.

తను యీరోజు యీస్థితిలో వుండటానికి ముఖ్యంగా గోవిందరావుగారు కారణం. ఆ రోజు రైల్లో తను వారి కంపార్టుమెంటులో ఎక్కకుండా వేరే యింకొక కంపార్టుమెంటులో ఎక్కినట్లయితే తను యీనాటికి ఎక్కడుండేవాడో-ఎలావుండేవాడో?

ఆ పుణ్యదంపతులకు మనస్సులో నమస్కరించాడు.

ఆలోచనలన్నీ మాని నిద్రకుపక్రమించాడు. కానీ నిద్రరావటం లేదు. సినిమాకు వెళదామనిపించిదిశర్మకు. వెంటనే డ్రెస్‌మార్చి బైలుదేరాడు.

బాల్కనీ టిక్కట్టు తీసుకుని హాలులో ప్రవేశించాడు. సినిమా ప్రారంభించి అప్పటికి ఒక పావుగంటయింది. ఒక గంట గడిచిన తరువాత సినిమా విసుగనిపించింది. తలకాయ నొప్పివేసి బంగళాకు బైలు దేరాడు.

వాతావరణం చల్లగా వుంది. చలికాలమైనా యింకా చలి వుద్ధృతం కాలేదు. ఆకసమున నక్షత్రాలు మిలమిలా మెరసి పోతున్నాయి. అమావాస్య దగ్గరకొస్తున్నదేమో చీకటిగా వుంది. బజార్లలో మనుష్య సంచారమే లేదు.

అప్రయత్నంగావాచీచేసిచూశాడు. 11-00 అయింది. సిగరెట్టు వెలిగించి బంగళా సందులోకి తిరిగాడు. ఆ సందులోవున్న ఎలక్ట్రిక్ స్థంభాలకున్న బల్బులన్నీ మండిపోయాయేమో ఒక్కటో అరో మాత్రం గుడ్డిగా వెలుగుతున్నాయి. డిపార్టుమెంటు వాళ్ళను తిట్టుకున్నాడు మనస్సులో.

ఇంతలో నిశ్శబ్దాన్ని చీలుస్తూ "రక్షించండి!" అని సన్నగా కేకవిన్పించింది.

చేతిలోని సిగరెట్‌ను దూరంగా విసిరేసిచూట్టూచూశాడు. ఆ కేక ఒక స్త్రీ కంఠంనుండి వెలువడిందని తెలుసుకోవటానికి అతని కట్టేసేపు పట్టలేదు.

"రక్షించండి" అని మళ్ళీ సన్నగా విన్పించింది.

కేక విన్పించిన దిసకే అడుగులు వేశాడు. దూరంగావున్న లైటు వెలుతురులో గోడకానీడలోయిద్దరువ్యక్తులు ఒక యువతిని బలవంతపెట్టడం స్పష్టంగా కనుపించింది.

అతని యువరక్తంపొంగిపొరలింది. వెంటనేవెళ్ళియిద్దర్ని నాలుగుతన్నులు తన్నాడు. ఆ యిద్దరు వ్యక్తులూ వెనుదిరిగి చూడకుండా పరుగుతీశారు.

శర్మ కీనీడలోవున్న ఆ మె ముఖం కేసి చూశాడు. కానీ సరిగా కనుపించలేదు.

భయంతో కంపిస్తున్న హృదయాన్ని చిక్కబట్టుకుని "సమయానికివచ్చినా శీలాన్ని దేముడిలా కాపాడారు. అందుకు నా కృతజ్ఞతలు" అందిఆమె.

"పురుషుడై జన్మించిన ప్రతివాడూ తన ఎదుట ఒక అబలపై జరుగుతున్న అత్యాచారాన్ని చూచి సహించిలేడు. మిమ్మల్ని యింటివరకూ పంపిస్తాను పదండి" అంటూ ముందడుగు వేశాడు శర్మ.

తన్ననుసరించి వస్తున్న యువతి వంక దగ్గరగా వచ్చిన ఎలక్ట్రికు బల్బు కాంతిలో చూశాడు శర్మ. ఒక్కసారిగా స్తబ్దుడై నిల్చుండి పోయి ఆశ్చర్యంతో "మీరా...." అన్నాడు.

అతని మాటలకు తలఎత్తి అతని వంకచూస్తూ "మీరా!" అందికస్తూరి.

"ఏమండీ మీరింత అర్ధరాత్రి వేళ ఎక్కడినుండి వస్తున్నారు. పిల్ల చేతుల్లో ఎలా చిక్కారు" అన్నాడు.

"రూములో పడుకుంటే నిద్రపట్టలేదు. సినిమాకు వెళ్ళాను. తలనొప్పిగా వుంటే మధ్యలోనే లేచి దగ్గరే కదా అని నడచి బైలుదేరాను. కొంత దూరంవచ్చేసరికి ఇద్దరువ్యక్తులువెంటాడటం మొదలెట్టారు. వారిని చూచి తొందరగా నడవటం మొదలెట్టాను. వారూ నాతోపాటేనా అంత తొందరగానే నడుస్తూ వస్తున్నారు. భయం వేసి రిక్షాకోసంచుట్టూ చూశాను. ఎక్కడా ఒక్కటికూడా కనుపించలేదు సరిగదా మనుష్యులు కూడా కనుపించలేదు. యీ లోపల వాళ్లు నాదోరుమూసి ఈ సందులోకినన్నెత్తుకుపోయారు. నేను పెనుగులాడి రక్షించండి" అనిఅరిచాను. మీరువచ్చి రక్షించారు. సమయానికి మీరు రాకపోతే నామానం దొంగిలింపబడేది. లోకంలో స్త్రీకి ముఖ్యమయిన మానంపోతే ఆ స్త్రీ యీ లోకములో పతితగా ముద్రవేయ బడుతుంది. అందరూ ఆమెను నీచముగా చూస్తారు. నాన్ని రక్షించిన మీకు నేను ఎంతో ఋణపడి వున్నాను" అంది కస్తూరి.

"నా ధర్మాన్ని నేను నిర్వర్తించాను" అన్నాడు శర్మ.

"మీరెక్కడి నుండి వస్తున్నారు" అంది అతనివంక సాలోచనగాచూస్తూ.

(మిగత మూడవ పేజీలో)

నేడే సికింద్రాబాద్‌లో శ్రీకృష్ణజయంతి

రాష్ట్ర యాదవ మహాసభ ఆధ్వర్యాన

సికింద్రాబాదు, ఆగస్టు 11

శ్రీ శోభకృతునామ సం॥ శ్రావణ బ॥8లు సోమవారము ది॥ 12-8-68 రోజున ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ ఆధ్వర్యమున సికింద్రాబాదు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నల్లగుట్ట గాంధీపాల్ పేట్‌లో శ్రీ మైనం శ్రీరాములు యాదవ అధ్యక్షతన శ్రీకృష్ణ జయంత్యుత్సవము యీ దిగువ కార్యవర్గం ప్రకారము జరుపబడును.

ఉదయం గ॥11లకు ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ కార్యవర్గ సమావేశము. సాయంత్రము గం॥5లకు గోపూజ శ్రీ రాగం బాలయ్యగారిచే హవనము గం॥6-30లకు భజనరాత్రి గం॥8లకు శ్రీ ముత్యాలఈశ్వరి భజన సమాజము నల్లగుట్ట భక్తబృందము వారిచే రాత్రి గం॥ 7నుండి 9వరకు ఉపన్యాసములు భజన గం॥ 10నుండి వీరభద్ర భజన సమాజము వారిచే రాత్రి గం॥ 12లకు శ్రీకృష్ణజననము ఈక్రింద పేర్కొన బడినవారు ఉపన్యాసిస్తారు.

శ్రీ.వి. గురుమూర్తి [కార్మిక, శాఖా రవాణామాత్యులు] కిమన్‌లాల్ యాదవ్ యల్లావుల కోటేశ్వర్‌రావు యాదవ్ శంకర్ సాహి యాదవ్ డా॥ ఆర్. సరోజిని యాదవ కనకరాజు యాదవ్ మధిర వెంకటేశ్వర రావు యాదవ కమ్మంమెట్టు వై. వెంకయ్య కౌన్సిలరు డి. ఆగమయ్య యాదవ్ ధన్నులాల్ యాదవ్ కేశబోయిన బాల్‌రాం యాదవ్.

సిక్కిం సరిహద్దుల్లో చైనా దళాల భారీకేంద్రీకరణ

40 వేల మంది టిబెట్ రాజకీయ ఖైదీలను విడుదలచేసి సైనిక కార్యక్రమాలకు వాడుకుంటున్నారని వార్త

పికోర్ ఘడ్, ఆగస్టు 11

నేపాల్-టిబెట్ సరిహద్దు దరిదాపునగల తక్కలకోట్ వద్దనూ, సిక్కిం సరిహద్దుల పొడువునా చైనా తనసైనిక కార్యక్రమాలను ఉధృతంగా కొనసాగిస్తున్నట్టు వార్తలు అందుతున్నాయి.

ఇటీవలనే టిబెట్‌కు వెళ్ళివచ్చిన నేపాల్‌కు చెందిన పోటియా నాయకులు పైసమాచారం తెలియజేశారు.

తక్కలకోట తూర్పుదిశన దాదాపు 25 మైళ్ళ దూరానగల ఖోజ్రీనాథ్ గోంప్పావద్ద ఒక కొత్త సైనిక స్థావరాన్ని చైనీయులు నెలకొల్పుకొన్నారనీ వారు తెలిపారు. అక్కడ చైనా దళాల సంఖ్యదాదాపు రెండు డివిజన్ల మేరకుఉందని చెప్పారు.

తిన్కార్, శాంగులా కనుమల దరిదాపునగల గ్రామాలలోని నేపాల్ నివాసులతో స్నేహ సంబంధాలు దుకుర్చుకోవడానికి చైనీయులు ప్రయత్నిస్తున్నారని తెలుస్తు తెలుస్తున్నది.

40 వేల టిబెట్ ఖైదీల విడుదల

దాదాపు 40 వేల టిబెట్ రాజకీయ ఖైదీల నందర్ని విడుదల చేసివట్టు తెలుస్తున్నది. అగ్రగామి ప్రాంతాలకు యుద్ధనిల్వలను, సరఫరాలను తీసుకపోవడానికి ఆఖైదీలనందర్ని వాడుకుంటునారని విశ్వసనీయముగా తెయవచ్చిది. సైనికాధికారుల హూర్పులు తీవ్రముగా జరుగుతున్నాయనీ, రాకెట్లు,ట్యాంకులు సరిహద్దు చేరువకు అనంతముగా, రవాణా చేస్తున్నారనీ, యులు ప్రయత్నిస్తున్నారని తెలుస్తు తెలుస్తున్నది.

విశ్వశాంతికి చైనా ముప్పు

అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ వెల్లడి

వాషింగ్‌టన్, ఆగస్టు11

ప్రపంచ శాంతికి కమ్యూనిస్టుచైనా వల్ల నేడున్న ప్రమాదంకంటే వచ్చే దశాబ్దంలో మరీ భయంకరముగా ఉంటుందని ప్రెసిడెంటు కెనెడీ ఇటీవల పత్రికా విలేకరుల సమావేశములో పొచ్చరిక చేశారు.

కొరియా, ఆగ్నేయాసియా దేశాలలో కమ్యూనిస్టుల దురాక్రమణ చర్యల ఉద్ధృతం, అణ్వాయుధ పరీక్షల నిషేధపు పరిమిత సంధిపట్ల చైనా కమ్యూనిస్టుల వైఖరి ఇటీవలి రోజులలో ముఖ్య చర్చనీయాంశాలైనవి. అందుకనే ఈ అంశాలపై పత్రికలవారు అడిగిన ప్రశ్నకు శ్రీ కెనెడీ జవాబు చెప్పవలసి వచ్చింది.

జనాభాప్రమాణాన్నిబట్టి చూచినా కమ్యూనిస్టు చైనా ప్రపంచములో ఒక సమస్యగా పరిణమించిందని చెప్పక తప్పదు.

ఇప్పుడు కమ్యూనిస్టుచైనా జనాభా 70, కోట్లుఅని అంచనా వేస్తున్నారు. కాగా అక్కడి జనాభా సాలుకు 1 కోటి 40 లక్షల నుంచి 1 కోటి 50 లక్షలదాకా పెరుగుతూనే ఉన్నది.

దేశ విస్తీర్ణ, జనాభా ప్రమాణాలనుబట్టి, దాని పొరుగు దేశాలకు అది ప్రమాదకారి కావాలని యెక్కడా లేదు. అయితే ప్రెసిడెంటు కెనెడీ చెప్పినట్లు స్టాలిన్ పంథాలో శక్తిమంతంగా వ్యవస్థీకరించబడిన కమ్యూనిస్టు చైనా, దానిచుట్టూఉన్న బలహీన రాజ్యాలకు "పీడగా" పరిణమిస్తుం దనటములో సందేహములేదు.

పీకింగుప్రభుత్వం స్టాలిన్ పంథాలో కట్టుదిట్టంగా వ్యవస్థీకరించబడటమే కాకుండా, ప్రపంచంలో కమ్యూనిజం విస్తరణకు అంతర్‌జాతీయ యుద్ధాన్ని బహిరంగంగా ప్రచారంచేస్తున్నసంగతి అందరెరిగినట్టిదే.

కమ్యూనిస్టుచైనాఅణ్వాయుధాలు గల రాజ్యంగా తయారవటానికి మరి పదేళ్ళుపట్టవచ్చును. కాని ప్రభావాన్ని దాని ప్రమాదాన్నుంచితప్పించటానికి ఇప్పటినుంచి కృషి చేయక తప్పదు.

ఇప్పటి అణ్వాయుధ పరీక్షల సంధి, పరిమితమైనదైనప్పటికీ, అట్టి ప్రమాదాన్ని తప్పించటంలో ఇది ఒక చర్య అని ప్రెసిడెంట్ కెనెడీ అభిప్రాయపడుతున్నారు. అంతరిక్షంలో వాతావరణంలో, సముద్రాలలో అణు పరీక్షలను ఆపేసం చేయటానికి సమాధానం కుదుర్చుకోవటం ద్వారా, అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్‌లు సమ్మతమయిన పరీక్షల నిషేధపు సంధి సాధించటానికి పురోగమిస్తున్నవి.

ఈలోగా అణ్వాయుధాల విస్తరణను ఆపు చేయటానికి ఈ పరిమిత సంధి అద్భుతంగా తోడ్పడగలదు. ఈ సంధికి కట్టుబడి ఉండటానికి ముందుకు వచ్చే ప్రపంచ దేశాల సంఖ్యపై దీని ప్రయోజనం ఆధారపడి ఉంటుంది.

ఈ సంధిని అవహేళ్యం చేయటానికి కమ్యూనిస్టుచైనా ముమ్మరంగాకృషి చేస్తున్నది, అయినా అది ఈసంధిలో చేరటానికి దానికి యెప్పుడూ ఆహ్వానం ఉండనే ఉంటుంది. ప్రెసిడెంట్ కెనెడీ పత్రికలవారికి ఇట్లా చెప్పారు:

"కమ్యూనిస్టుచైనా కూడా ఈ సంధిలో చేరాలని మేము అభిలషిస్తున్నాము .... ప్రపంచశాంతికి వాటిల్ల ఇందులో చేరటం అవసరం."

పోతే కమ్యూనిజం అమలు సమస్యపై మాస్కో - పెకింగుల మధ్య వచ్చిన వివాదం సందర్భంగా సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కమ్యూనిస్టు చైనాను గట్టిగా విమర్శిస్తున్నాడు.

అణుపరీక్షల నిషేధపు పరిమిత సంధిపై సోవియట్ యూనియన్ సంతకం చేయటానికి గల కారణం పీకింగ్ ప్రభుత్వం అణ్వాయుధాల నిర్తాణానికి చేస్తున్న సన్నాహాలవల్ల మాస్కోకు కలిగిన ఆందోళనేనని నిర్వచించవచ్చు.

ఈరకం సంధిపై సంతకాలు జరగాలనీ అమెరికా బ్రిటన్‌లు యెంతో కాలం నుంచి సోవియటు యూనియన్‌ను కోరుతున్న సంగతిని ఇక్కడ ప్రస్తావించటం సందర్భోచితముగా ఉంటుంది-

సోమవారం (ఆగస్టు 5) నాడు మాస్కోలో జరిగినసంధిపత్రంపై సంతకాల ఉత్సవంలో శ్రీ కృశ్చేవ్ ఇట్లా చెప్పారు:

"నేటి ప్రపంచ పరిస్థితులలో శ

అనుబంధాలు

(రెండవపేజీ తరువాయి)

"నేను సినిమాకు వెళ్ళాను. పిక్చర్ బాగుండక మధ్యలోనే లేచొచ్చాను" అన్నాడు.

యింతలో కస్తూరి రూము వచ్చింది. "సెలవ్!" అని రూము వైపు దారి తీసింది.

ఆమె శాశంతిసిరూమ్‌లోకివెళ్ళేంత వరకూ వుండి బంగాళా చేరుకుని కస్తూరిని గురించి ఆలోచిస్తూ నిద్ర పోయాడు శర్మ.

మర్నాడు సాయంత్రం అయిదు గంటలకు కస్తూరిని చూద్దామనే అభిలాషతో ఆమె రూముకు పోయాడు.

రూము తాళం వేసివుంది. ప్రక్క భాగములో వున్నవారిని అడగగా "వాళ్ళనాన్నకు సీరియస్‌గా ఉందని టెలిగ్రాం వస్తే యింటికి వెళ్ళింది నాయనా...." అంటూ చెప్పారు.

మరి 15 రోజుల తర్వాత ఒక సాయంత్రం పార్కుకు వెళ్ళాడు.

నడుస్తున్న వాడల్లా ఆగి అతనికి కొద్దిదూరములో వున్న కస్తూరిని చూచి అటుకేసి నడిచాడు. ఆమెకు క్రొద్దిదూరములో చలికిలబడ్డాడు.

అలికిడివిని అంతవరకూ ఎక్కడో శూన్యంలోకి చూస్తున్న కస్తూరి ప్రక్కకు తిరిగి శర్మను చూచింది.

ఆమె ముఖములో విషాద రేఖలు ద్యోతకమవుతున్నాయి. మొత్తం మంతా వాచిఉంది. అప్పటి వరకూ ఏడ్చివుంటుందని ఆమెకళ్ళ ఎరుపును బట్టే తెలుసుకున్నాడు.

"ఎప్పుడొచ్చారు...."అన్నాడు.

"ప్రొద్దున...."అంది కస్తూరి.

"మీనాన్నగారికి యెలా వుంది" అన్నాడు ఆమెవంక కన్నార్పకుండా చూస్తూ.

"మా....నాన్నగారు పోయారు" అని చెపుతున్నపుడామె కంఠం గద్గదికమైంది. దుఃఖముతో మరిమాట్లాడలేక పోయింది. రుమాలు ను నోటికడ్డముంచుకుంది.

శర్మ హృదయానికి కూడా ఏదో తెలియని బాధ కలిగింది.

ఆమె కళ్ళలోని నీటి బిందువులను స్పష్టంగాచూస్తూ" ఊరుకోండి- ఏడవకండి.... మీరు చదువుకున్నవారు. మీరే యిలా ఏడిస్తే ఎల్లా.....మీ నాన్నగారు పెద్దవారు కాబట్టి పోయారు. యీ కలియుగములో పుట్టిన ప్రతి వారూ చావక తప్పదు" అన్నాడు ఆమెను వోదారుస్తూ.

ఆమె రుమాలతో కన్నీళ్ళు తుడుచుకుంది.

కొన్ని నిముషాల తర్వాత మిమ్ముల్నొక విషయమడుగుదామనుకుంటున్నాను. అడగమంటారా"అన్నాడు శర్మ.

"అడగండి....."అంది.

"మీకిక్కడేం చేస్తున్నారు..... చదువుకుంటున్నారా- లేక- ఉద్యోగం చేస్తున్నారా".

"వుమెన్స్ కాలేజీలో సెకండియ్యర్ బి. ఎ. చదువుతున్నాను" అంది.

తరువాత వారిప్రసంగం క్రికెట్ పై మళ్ళింది. కొంచెంసేపు వాదించుకున్నారు.

అప్పుడే పార్కు రేడియోలో నళినీ మోహన్ పాంథియవార్తలు చదువుతున్నాను.

"వెళ్ళాంపదండి" అన్నాడుశర్మ... యిద్దరూ పార్కు వైటకు నడిచి ఇంటి ముఖం పట్టారు.

5

శర్మ-కస్తూరిల పరిచయం స్నేహముగా మారి అప్పుడప్పుడు కలుసుకుని వివిధవిషయాలపై చర్చించుకునే వారు.

స్నేహం ప్రేమగా మారి ఒకళ్ళను విడిచి ఒకళ్ళు వుండలేనంత స్థితివరకూ వచ్చింది.....పార్కులూ, బీచ్‌లూ, సినిమాలూ అన్నీవాళ్ళవే

ఒకరోజు సాయంత్రపు నీరెండలో శర్మా, కస్తూరి మల్లెపొద ప్రక్కన కూర్చొని మాట్లాడుకుంటున్నారు.

ఆరోజు శర్మకు కస్తూరి యెంతో అందంగా కనుపించింది.

ఆమెకట్టుకున్న లెల్లటిచీర ఆమెకు ఎంతో శోభనిచ్చింది. తల్లో తురుముకున్న సన్నజాజుల గుభాళింపు శర్మకు మత్తెక్కిస్తోంది. ఆమె పెదవులపై చిరునవ్వు శర్మ హృదయంలో పాల వెన్నెల చిలికిస్తోంది.

కస్తూరివంక సాలోచనగా చూచి "కస్తూరీ...." అన్నాడు శర్మ.

"ఊఁ....." అంది.

"నేనడిగే ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్తావా" అన్నాడు సూటిగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"అడగండి....." అంది.

"నిన్ను నా జీవిత భాగస్వామిని చేసుకోవాలనుకొంటున్నాను.....".

ఆమె సిగ్గుతో తలవంచుకుంది.

"చెప్పు....." అని మళ్ళి ప్రశ్నించాడు.

ఆమె శర్మ వంక తిరిగి "మీవంటి వారికి భార్యనగుటకు నేనెంత అదృష్టవంతురాలిని..... కానీ మానాన్న పోయిన తర్వాత మా అమ్మయింటికి పెద్దది. ఒకసారి మా అమ్మ అభిప్రాయం తెలుసుకున్న బాగుండునని పిస్తోంది. మా అమ్మనామాటను త్రోసిపుచ్చదని నా నమ్మకం. ఇంకో వారం రోజులలో మాకాలేజీకి సెలవలిస్తారు. అప్పుడు మీరు మా యింటికివచ్చి మా అమ్మతో మాట్లాడండి" అంటూ అడ్రసువ్రాసి యిచ్చింది.

శర్మమనస్సు ఒక్కసారిగా తేలికనిపించింది. వెయ్యిపనుగుల బలం వచ్చినట్లయింది. ఆమె అంగీకరిస్తుందో లేదోనన్న సంకోచంలో వున్న శర్మకు ఆమెనుండి అంగీకారం రాగానే మనస్సులో ఎనలేని ఆనందం కలిగింది. ఈ క్షణం నుండీ కస్తూరి తన భార్య, తనజీవిత భాగస్వామిని. కస్తూరి వంటి అందగత్తయిన భార్యను పొందగలుగుటకు తాను తన అదృష్టవంతుడు.

మెల్లగాకస్తూరిని దగ్గరకులాక్కుని ఆమె అరుణాధరాలపై ముద్దుపెట్టుకున్నాడు, అతని కౌగిలిలో యిమిడిపోయింది కస్తూరి. పదిని ముషాలవరకూ ఆ ఆనందం నుండి తేరుకోలేక పోయారుయిద్దరూ.

సంతోషంతో ఇంటిముఖం పట్టారు.

బంగళాచేరుకున్న శర్మకు యీ విషయం అమ్మా,నాన్నలకు తెలియజేద్దామనిపించింది. మర్నాడు కాలేజీలో యింటికి వెళ్ళాడు. కారును పోర్టికోలో ఆపి ఇంట్లోకి నడిచాడు. అప్పుడే రామయ్య గుమ్మంద గ్గిర ఎదురయ్యాడు.

రామయ్య సంతోషంతో "ఎప్పుడొచ్చారు.... చినబాబూ" అన్నాడు.

"ఇప్పుడే తాతా.... కులాసాగా వున్నావా...."అన్నాడు శర్మ"

"మీ దయవల్ల కులాసాగానే వున్నానుబాబూ. చిక్కిపోయినట్టుందారుబాబూ" అన్నాడు రామయ్య శర్మని పరీక్షగా చూస్తూ.

సమాధానముగా నవ్వి లోనికి నడిచాడు.

గోవిందరావూ-సుశీలా కాఫీలు త్రాగుతున్నారు. "అమ్మా!" అంటూ తల్లి సోఫాదగ్గరకునడిచాడు.

"ఎప్పుడొచ్చావుబాబూ-కులాసాగా ఉన్నావా. నీ ఆరోగ్యము బాగా వున్నదా....హోటల్ తిండి సరిపడుతున్నదో లేదో....ఎలాచిక్కిపోయావో చూడు" అంది శర్మశరీరాన్ని తడుముతూ.

"ఇప్పుడేవనమ్మా.... కులాసాగానే వున్నాను. నేనేం చిక్కలేదే అమ్మా....నీకళ్ళకు అల్లా కనిపిస్తున్నానేమో-చాలారోజులైందికదూ నన్ను చూచి. నా ఆరోగ్యం సుగతుంచి ముందు నీఆరోగ్యంఎలా వుందమ్మా" అన్నాడు.

"ఈ మధ్య ఒకరోజు జ్వరం వచ్చింది.

యిప్పుడు బాగానే వుంది....ఒంట్లో బలహీనతవల్ల జ్వరం వచ్చిందని డాక్టరు చెప్పాడు. మందులూ, టానిక్కులూ తీసుకుంటున్నాను...."అంది సుశీల.

"జ్వరం వచ్చినప్పుడు నాకు లెటర్ వ్రాయలేదేమమ్మా...."

"మీనాన్నగారు వ్రాస్తానన్నారు... కానీ నేనేవద్దన్నాను.... ఏదో మామూలుజ్వరమేగా అదేతగ్గుతుందిలే అనిఅన్నాను. నీకు లెటర్ వ్రాస్తే గాబరాపడి అక్కడనుండి యిక్కడకు వస్తావు. ప్రయాణంవల్ల నీకేదయినా జబ్బుచేస్తే- నీవు బాధపడటం నేను చూచి సహించలేను!"అంది.

తనంటె ఎంతప్రేమ అమ్మకు. తను కన్న కొడుకు కాకపోయినానతన్ని ఎంతోఅభిమానముగా చూస్తోంది.తనకు ఎప్పుడైనా తలకాయనొప్పివస్తే ఎంత పద్దన్నావినక తనప్రక్కనపడుకుని తనమీద చేయివేసి నిద్రపుచ్చేదాకా వదలకుండేది.. ఒకసారి బి.ఎస్‌సి. పరీక్షకు వెళ్ళవస్తే రాత్రి పరీక్ష తనకు ఉపచారాలు చేసింది. యింతఅభిమానమూ, ప్రేమా, కలిగిన అమ్మను పొందినతను ఎంత అదృష్టవంతుడూ! పూర్వజన్మలో ఎంతో పుణ్యం చేసుకుని పుడితే పుంటాడు మనస్సులోనే ఆమెకు నమస్కరించాడు.

కొన్నినిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా శర్మ-గోవిందరావుపుచంకజూచి "నాన్నా...." అన్నాడు.

"ఏంబాబూ...."

మీతో చెప్పకుండా ఒక విషయంలో స్వతంత్రించాను.. అందుకు నన్నుమన్నిస్తారని ఆశిస్తాను.."

"ఏమిటి నాయనా....అది"

"కస్తూరిఅని మద్రాసులో బి. ఎ. చదువుతున్నది ఒక అమ్మాయి. ఆమెను వివాహం మాడాలని నిశ్చయించుకున్నాను...." అని కస్తూరి తనకు గడియారము బహుమతిగా యిచ్చిన దగ్గరనుండీ-ఆమె వివాహానికి పొవ్వుకున్నవరకూ చెప్పాడు.

"సంతోషం నాయనా! నీ మనసుకు నచ్చిన పిల్లను చేసుకుని మీ యిద్దరూ చిలకా-గోరింకల్లా కాపురంచేస్తుంటే చూచి ఆనందించటంకన్నా మాకింకేమి కావాలి, వున్నది నువ్వొక్కడివి.... నీ యిష్టమే మా యిష్టం" అని తన సంతోషాన్ని వ్యక్తంచేశాడు గోవిందరావు.

భర్త మాటలువిని సుశీల కూడా మురిసిపోయింది.

6

కస్తూరి చెప్పిన విధంగా వారం రోజులు గడచిన తరువాత వాళ్ళింటికి వెళ్ళాడు శర్మ.

రోడ్డుమీద నిలబడి ఒకసారి ఆ డాబాకేసి చూశాడు. క్రొత్తగా సున్నంకొట్టిన డాబాగోడలు సాయంకాలపు నీరెండలో మిల మిలా మెరుస్తోంది. చుట్టూవున్న పూల మొక్కలు గాలి తాకిడికి మెల్లమెల్లగా తల లూగిస్తున్నాయి.

గేటు తీసుకుని కాంపౌండులోనికి అడుగుబెట్టాడు శర్మ.

ప్రక్క నేవున్న మల్లె పందిరిమించి మలయమారుతం సుగంధాన్ని మోసులొచ్చింది. ఆ సువాసనను ఆఘ్రాణిస్తూ సింహద్వారాన్ని చేరుకున్నాడు శర్మ.

ద్వారంలో నౌకరు ఎదురై "ఎవరి కోసం బాబూ" అన్నాడు.

శర్మ ఏదో సమాధానం యివ్వబోయేంతలో 45 సంవత్సరాలు వయస్సు కల వితంతు ఒకావిడ బైటకువచ్చింది.

శర్మ కన్నార్పకుండా కొన్ని క్షణాలపాటు ఆమెను నిశితంగా పరిశీలించాడు.

"అత్తయ్యా!"అని అప్రయత్నంగా అతని పెదవులు మెల్లిగా గొణిగాయి. ఆ శబ్దం మాత్రం బైటకు రాలేదు.

అనేక సుధీర్ఘ వసంతాలు కాలగర్భంలో కలసిపోయినా అతని హృదయంలో చెరగని ముద్రవేసుకున్న తన మేనత్త స్వరూపం మాత్రం మరుగుపడలేదు

తెల్లని దుస్తుల్లో, మెరసిన వెంట్రుకలతో వృద్ధాప్యపు ఛాయలతోవున్న అత్తయ్యను వెంటనే గుర్తుపట్టగలిగాడు.

అతనిలో ఆనందం పొంగిపొరలింది? ఒక్కసారిగా "అత్తయ్యా"అన్నాడు.

"ఎవరూ!" అందామె ఆశ్చర్యపోతూ.

"నేనత్తయ్యా! శర్మను-గుర్తుపట్టలేదా" అన్నాడు శర్మ ఆతురంగా.

"శర్మ...." ఆ పేరును వినగానే ఆమె శరీరం జలదరించింది. ఆతృతను అణచుకుంటూ శర్మను అపాదమస్తకం పరిశీలించింది. పది సంవత్సరాలనాడు యింటినుండీ పారిపోయిన అనాథ జీవి....తన మేనల్లుడు....శర్మ.

అతన్ని గుర్తించిందామె.

"యింకా! గుర్తించలేదా-అత్తయ్యా!" అన్నాడు శర్మ.

ఆమె మౌనంగా లోనికి నడిచింది.

ఆమె వెనుకే శర్మకూడా లోనికి వెళ్ళాడు.

హఠాత్తుగా వెనుదిరిగి "ఎందుకొచ్చావిక్కడకు" అంది.

గతుక్కుమన్నాడు శర్మ.అత్తయ్య రూపంలో మార్పువచ్చినా హృదయంలో మాత్రం మార్పురాలేదని గ్రహించడానికి తనకెంతోసేపుపట్టలా. ఇన్నాళ్ళుగా తను పరాయి యువతిగా భావించిన కస్తూరి....మామయ్య కూతురా....ఏమిటి విచిత్ర అనుబంధం. అతనిలో సూతనోత్తేజం కలిగింది. ఏదో దృఢ నిశ్చయాని కొచ్చాడు

"కస్తూరికోసం....అత్తయ్యా".

"దానితో నీకేంపని....దానితో మాట్లాడే అర్హత కూడా నీకులేదు" అని గర్జించింది.

"కస్తూరితోమాట్లాడే అర్హత నాకు తప్ప మరెవ్వరికి వుంటుంది అత్తయ్యా, నేను ఆమెకు బావను"అన్నాడు శర్మ.

అప్పుడే హాలులోకి వస్తున్న కస్తూరి శర్మ నోటినుండి వెలువడిన చివరి మాటలు విని నిర్ఘాంత పోయింది. అక్కడే నిలబడిపోయింది....ఆమె రాకనవరూ గమనించలేదు.

"ఆ అనుబంధాలన్నీ ఆ నాడే [illegible]

'అని తెలుసుకుంటే తెలిపోయే అనుబంధాలా అత్తయ్యా....కాపు గనకనే కస్తూరితో నాకు పరిచయం కలిగింది. మేమిద్దరం ప్రేమించుకున్నాం ...." అన్నాడు శర్మ.

"పిల్చివారుకు కట్టబెట్టు! నీ అంత స్త్రీమిటి-పూ అగత్తమిటి. అయ్యో కృష్ణా... ప్రేమించానని చెప్పగానే సరిపోయిందా. గుడ్డిగవ్వకు కొరగాని వాడిని మా అమ్మాయిని ప్రేమించావా. ఆ మాట చెప్పటానికి నీకు సిగ్గులేదూ" అ దాడిపోసినట్టుగా.

ఆమె అభిప్రాయాన్ని గ్రహించాడు శర్మ.

"కొరగాని వాడిని కావచ్చు-కాని అత్తయ్యకు తగనివాడిని కావచ్చు. కానీ ప్రేమకు హెచ్చు తగ్గులు లేవుగా అత్తయ్యా" అన్నాడు.

కస్తూరి అతని మాటలన్నీ వింది. ఆమె హృదయంలోని సంఘర్షణ తెలిసింది. పది సంవత్సరాల కితం ఆనాడు ఆరుగుమీద పడుస్తూ కూర్చున బావను తాను ఓదార్చుతున్న దృశ్యం కళ్లకు కట్టినట్లు కదిలింది.

"ఆమె చప్పున "బావా" అంటూ శర్మను సమీపించింది"

"కస్తూరీ! వాడు అనామకుడు. వాడితో మనకేమిటీ...." అందావిడ.

"అలా అనకమ్మా! అతనెవరో కాదమ్మా. బావ! యీ సంగతి ఇంత కాలముగా తెలువకపోయినా ఇప్పటికయినా తెలిసినందుకు సంతోషించు" అంది కస్తూరి.

కస్తూరి కూడాతన్ని గుర్తించినందుకు మురిసిపోయాడు శర్మ.

"అత్తయ్యా! మేమిద్దరం పరస్పరం ప్రేమించుకున్నాం. నిండు హృదయముతో మా ప్రేమను ఫలింపజేయి." అని ప్రాధేయపడ్డాడు శర్మ.

"ప్రేమేదు!....అలా యెన్నటికీ జరుగదు. కూటికి గతి లేని నిరుపేద కిచ్చి నాబిడ్డ గొంతు కొయ్యలేను ఇహనువ్వు మర్యాదగా బయటకువెళ్ళు."

శర్మ నిశ్శబ్దంగా వెనుదిరిగాడు. గుమ్మంకేసి కదిలాడు. వెనుకనుంచి కస్తూరి "బావా!" అని ఒక్కసారిగా కేక వేసింది. అతని గుండెలమీద వాలిపోయింది.

"చూశావా!అత్తయ్యా! యీఅనుబంధాన్ని విడదీయటం నీకు సాధ్యమా" అన్నాడు శర్మ చిరునవ్వు నవ్వుతూ.

అతని మేనత్త హృదయం అగ్నిగోళమై జ్వలించింది.

కస్తూరిని చెయ్యి పట్టుకుని యివతలకు లాగుతూ "శర్మా! యిదిఎన్నటికీ జరుగదు. నాబిడ్డను ఒక లక్షాధికారికిచ్చి చేద్దామని అదివరకే నిశ్చయించుకున్నాను" అంది.

"అత్తయ్యా! డబ్బు శాశ్వితమని భావిస్తున్నావు. అది యీవేళ వుంటుంది. రేపు పోతుంది, కానీ ఒక మంచిపని చేసిన ఘనత ఏనాటికీ నమసిపోదు. అని తీవ్రంగా సమాధానమిస్తూ "కస్తూరీ! మీ అమ్మ నిన్ను డబ్బుతో స్నానమాడించాలని చూస్తోంది. ఆమె హృదయం ధన పిపాసతో కరుడుగట్టింది. డబ్బుకాశించేవాళ్ళు యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతారు తమబిడ్డల సుఖ సంతోషాలను గూర్చి మాడా యోచించరు. ఇంకా ఇక్కడే వుండి నరకంలో పడిపోతావో జీవితాన్ని స్వర్గతుల్యం చేసుకుంటావో తేల్చుకో!" అన్నాడు.

"బావా! నేను నిన్ను మనసారా ప్రేమించాను. నీవు లేనిచోటు నాకు స్మశానవాటికతో సమానం. నన్ను నీతో బాటు తీసుకుపో-బావా!"అంటూ అతని వైపు నడిచిందామె.

"వెళ్ళొస్తాం - అత్తయ్యా!" అంటూ శర్మ - కస్తూరి చెయ్యి పట్టుకుని ద్వారంకేసి నడిచాడు.

మేనత్త ఒక్క క్షణం పాటు స్థాణువులా నిలబడి పోయింది. అవును! కస్తూరి లేని చోటు - తనకూ స్మశానమే. భర్త మరణించినా కూతురు మీద యెన్నెన్నో ఆశలు పెట్టుకుని జీవిస్తోంది. తన బిడ్డ కోరికను కాదని ఆమెను దూరం చేసుకుంటే తనబ్రతికి నందుకు ఫలితం లేదు." ఆమె లోని కాఠిన్యమంతా కరిగిపోయింది.

"శర్మా!" అని బిగ్గరగా అరచింది.

వెంటనే యిద్దరూ వెనుదిరిగి వచ్చారు.

"నన్ను క్షమించు నాయనా! మీ యిష్టప్రకారమే కానివ్వండి. చిన్నతనంలో నిన్నెన్నో రకాల హింసించాను. అవన్నీ మర్చిపో" అందామె రుద్ధకంఠంతో.

"అలా అనకత్తయ్యా! పెద్దదానివి మమ్మల్ని దీవించు" అంటూ ఆమెపాదముల మీదకు వంగాడు. అతనితో పాటే కస్తూరికూడా వంగింది. ఆమె మనస్సులోనే వారిని దీవించింది. ఆమె కంటినుండిఆనందబాష్పాలుస్రవించినై.

*

కారులో నుండి దిగి శాంతిభవనము వంక ఆశ్చర్యంతో చూస్తూ నిలబడిపోయిన అత్తయ్యనూ, కస్తూరినీ తీసుకుని లోనికి నడిచాడు శర్మ....

ఎదురుగా వచ్చిన తల్లికి నమస్కరిస్తూ "అమ్మా! యిదిగో నీ కోడలు" అన్నాడు కస్తూరిని చూపిస్తూ.

"అమ్మిలా వుంది .... మీ ఇద్దరూ యీమధ్య తోడూ సరిపోయింది .... " అంటూ కస్తూరి బుగ్గలు నిమురుతూ మురిసిపోయింది కస్తూరిని చూచి [illegible]

"ఎవరో తెలుసా - మామామయ్య కూతురు .... "

"మరి ఆ విషయం ఇంతకు పూర్వం చెప్పలేదేం మాకు". అంది సుశీల.

"నాకూ యింతకు ముందే తెలిసింది....నాన్నగారేరమ్మా" అన్నాడు శర్మ.

"అదుగో - వారూ యిప్పుడే వస్తున్నారు .... " అంది అప్పుడే హాలులోనికి అడుగుపెట్టిన భర్తవంక చూపిస్తూ ....

శర్మ, కస్తూరి తండ్రి సహోదరుడికి నమస్కరించాడు .... గోవిందరావు వారిద్దరినీ ఆశీర్వదించాడు.

"శర్మే మిటీ - యిక్కడుండటమేమిటి .... వీరిద్దరినీ అమ్మా-నాన్నా అని పిలవడమేమిటి .... శర్మనువారు పెంచుకున్నారా అని ఆశ్చర్య పోయి చూస్తున్న అత్తయ్యవంక తిరిగి "అత్తయ్యా! యింటినుండిపారిపోయి వచ్చిన దగ్గరనుండి ఇక్కడేవున్నాను" అత్తయ్యా! యింటాక మీ అంతస్థుకు తగనివాడనన్నావు - గుడ్డిగవ్వకుకొరగానివాడనన్నావు - కూటికి గతి లేని నిరుపేదనన్నావు. నీ కూతుర్ని ఒక లక్షాధికారికి యిద్దామనుకున్నావు. కానీ కస్తూరిని 15 లక్షలకు అధికారిని నాకు యిచ్చావు. యిప్పుడేమంటావు" అన్నాడు శర్మ ఆమెవైపు చూస్తూ.

"చచ్చిన పామును యిక్కడెందుకు చంపుతావు నాయనా. డబ్బే ప్రధానమనుకున్నాను. అనుబంధంతో కూడిన మీ పవిత్ర ప్రేమను నాకే కాదు బ్రహ్మకు కూడా విడదీయానికి సాధ్యం కాదేమోనని అనుకుంటున్నాను .... "

"వదినగారనట్లు - మీది పవిత్రమైన అనుబంధం బాబూ" అంది సుశీల.

సమాప్తి



హైదరాబాద్-ఎ

మంగళవారం ఆగస్టు 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ. 7-30 సుగం సంగీత్, 7-45 రాగమంజరి, 8-00 అం-వా, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 పాఠశాలలకు[ఉర్దూ], 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమము సమకాలీన సాహిత్యము-నవల ప్రసంగం కొండముడి శ్రీరామచంద్రమూర్తి 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే) 8-00 పాంచజన్యం రూపకము. 8-30 కల్పలత శ్రోతలు కోరిన పాటలు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భారత్-చైనా యుద్ధం, 9-30 అఖిల భారత సంగీత రూపక కార్యక్రమం, హిందీ రచన: వి.రామమూర్తి "వేణు" (ఢిల్లీ నుండి రిలే), 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

ఆగస్టు 20న కృశ్చేవ్ యుగోస్లా' పర్యటన

మాస్కో, ఆగస్టు 11

శ్రీ నికితా కృశ్చేవ్ ఆగస్టు 20 నాడు యుగోస్లేవియా సందర్శిస్తారని టాస్ ప్రకటించింది.

ఆయన వెంట, సలీమోవ్, సోవియటు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి యూరి అండ్రోపోవో, మరో నాయకుడు ఉంటారు. ఇదికేవలం విశ్రాంతయాత్రగానే పర్యటించబడింది.

4వ సంయుక్త వారం

ఉత్తమ చిత్రా వారి:

బిన్ బాదల్ బర్సాత్

తా: ఆశాపరేఖ్, విశ్వజిత్, నిషి, దేవకిషన్, మహమూద్.

దర్శకత్వం: జ్యోతిస్వరూప్.

సంగీతం: హేమంత్‌కుమార్.

పాటలు: షకీల్.

జమ్‌ఖుచ్ మహల్ (పూర్తి ఏ.సి.కండిషన్డు) హైదరాబాద్

మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు హబీబ్- నాందేడ్

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

16 వ సంయుక్త వారం

టానీ వాకర్స్:

కౌన్ అప్నా కౌన్ పరాయ

తా: వహీదా రెహమాన్, జానీవాకర్, విజైకుమార్, నిరూపరాయ్, షమ్మీ, సౌదాగర్ సింగ్.

లిబర్టీ-హైదరాబాద్ & ప్రకాష్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు శ్రీశాయ్‌టాకీస్ బోలారం, సాగర్ నాందేడ్

—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

రాయల్ స్టుడియోస్:

దేవసుందరి

తా॥ కాంతారావు, జానకి, రాజనాల, ఎ. వి. సుబ్బారావు, శివరావు

రీగల్ - బైగంబాద్

ఆటలు: 3-00 6-30, 9-30 గం॥

అద్భుత ఆకర్షణ: ఏడుకొండలస్వామి మాహాత్మ్యం రీల్ చూపబడును.

ఎస్. ఎన్. ఎ. పి. విడుదల.

8 వ సంయుక్త వారం

వాసుఫిల్మ్స్

అనుబంధాలు

దర్శకుడు రామకృష్ణ-శ్రీఫిల్మ్స్



దేవస్.. హైదరాబాద్ అంబిలి.. సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

4 వ వారం:

శ్రీనివాస్-వరంగల్

అనుబంధాలు

9 వ సంయుక్త వారం

ఆర్. సి. తల్వార్స్:

ఏక్ దిల్ సౌ అఫ్సానే

తా: రాజ్‌కపూర్, వహీదా రెహమాన్, లలితాపావర్. టున్‌టున్.

అశోక్-హైదరాబాద్ నటరాజ్-సికింద్రాబాద్

నేడు 8 ఆటలు: 3-00, 6-15, 9-30.

2వ వారం రీగల్-బారంగాబాద్

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

26 వ వారం:

ఈ శతాబ్దమునకు ఉత్తమ చిత్రం.

పుష్ప పిక్చర్స్

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

ప్రభాత్- హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30. —విజయ రిలీజ్.

ప్రకటన నోటీసు

కాగితపు రద్దు వేలం

ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తక ప్రచురణాలయం

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తక ప్రచురణాలయంలో నిలవవున్న సుమారు 50 టన్నుల కాగితపు రద్దు, చిత్తుకాగితాలను హైదరాబాదు మింటు కాంపౌండులోని ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తక ప్రచురణాలయం డైరెక్టరు 27-8-1968 తేదీన మధ్యాహ్నం 2-30 గంటలకు వారి కార్యాలయంలో వేలం వేయుదురు. ఈ వేలానికి సంబంధించిన వివరాలను కోరినచో పై కార్యాలయం నుండి పొందవచ్చును.

సం. ఎస్. నారాయణరావు

డైరెక్టరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండర్ నోటీసు (రీ-కాల్)

ఈ దిగువ పేర్కొన్న పనులకై రిజిష్టరైన పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టర్లనుండి మరియు సంస్థలనుండి సీలువేయబడిన టెండర్లను పిలువబడుచున్నవి. టెండర్లను 6-9-1968 తేది సాయంత్రం 3-30 గంటల వరకు స్వీకరింపబడును; మరియు దిగువ సూచకము చేసిన వారిచే అదేరోజు సా॥ 4-0 గంటలకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంప్లీషన్ మొత్తం	కంప్లీషన్ కాలం	ధరావతు మొత్తము	ధరావతు తిరిగి ఇవ్వబడు మొత్తము	టెండర్ పత్రముల ఖరీదు	పూర్తి చేయవలసిన కాలము
1.	నేషనల్ ఇన్‌స్టిట్యూట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కొరకు ప్రధాన వసతి గృహ భవన నిర్మాణము రాజేంద్రనగర్.	రు. 4,79,000/-	L.S.	రు. 11,975/-	రు. 11,975/-	రు. 28-56	11 నెలలు
2.	నేషనల్ ఇన్‌స్టిట్యూట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కొరకు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణము రాజేంద్రనగర్.	1,00,000/-	,,	2,500/-	2,500/-	24-48	6 నెలలు
3.	నేషనల్ ఇన్‌స్టిట్యూట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కొరకు రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిర్మాణం రాజేంద్రనగర్.	1,20,000/-	,,	3,000/-	3,000/-	25-50	9 నెలలు

1. టెండర్ పత్రములు, షెడ్యూళ్లు మొదలగు పత్రములు 26-8-1968 తేదీనుండి 5-9-1968 తేదీవరకు ఆఫీసు పనిచేయు రోజులలో ఆఫీసు వేళలలో పైన పేర్కొన్న టెండర్ పత్రముల ఖరీదును నగదు రూపమునగాని, చాలానుద్వారాగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజినీయర్ ప. వ. శాఖ స్పెషల్ డివిజన్ నెం. 1 కార్యాలయములో చెల్లించి రసీదునుపొంది, దానినే సూపరింటెండింగ్ ఇంజినీయర్ ప. వ. శాఖ హెడ్ క్వార్టర్ సర్కిల్ కార్యాలయములో దాఖలు చేసికొని పొందవచ్చును.

2. టెండర్‌కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు 24-8-1968 ఆఖరు తేది. దరఖాస్తులు 24-8-1968 తేది తరువాత సాధారణముగా చెల్ల నేరవు.

సం॥ (యం. శేషుమాధవరావు)

సూపరింటెండింగ్ ఇంజినీయర్,

పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్,

హైదరాబాద్ - (ఆం. ప్ర)

14 వ వారం

కుటుంబములకు హాస్యాన్ని చేయు ఉత్తమ చిత్రం.

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాషోణె.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

కాంగ్రెస్‌సంస్థను పటిష్ఠంచేయడానికి 50 మంది సీనియర్ కాంగ్రెస్‌వాదుల ఆవశ్యకత

నెహ్రూ నాయకత్వాన్ని కాంగ్రెస్‌ను బలహీన పరిచే శక్తులను ధైర్యంగా ప్రతిఘటించాలని లాల్ బహదూర్ శాస్త్రి హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

కాంగ్రెసు సంస్థలో జవం, జీవం కలిగించి, పటిష్ఠంచేయడానికి దాదాపు 40 నుండి 50 మంది నరసు సీనియర్ కాంగ్రెసు వాదుల అవసర ముందని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి నేడిక్కడ చెప్పారు.

కామరాజ్ ప్రతిపాదనను ఆమోదిస్తూ వ, ఐ. సి. సి. గయికొన్న తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, ఈ లక్ష్యాన్ని సాధించడానికి వారు అహరహాలు కృషిచేయవలసి ఉంటుందని శ్రీశాస్త్రి పేర్కొన్నారు.

ఢిల్లీప్రదేశ్ కాంగ్రెసు సంఘము కార్యకర్తల నుద్దేశించి శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

పార్టీని పటిష్ఠం చేయడానికిగాను కొంతమంది సీనియర్ కాంగ్రెసు వాదులు తమ మంత్రిపదవులను వదలి, పార్టీపనిని చేపట్టడం అనివార్యమైనదని లియన అన్నారు. పార్టీని గానీ లేదా ప్రభుత్వాన్నిగానీ బలహీనపరచడానికి దేశములోనూ, విదేశాలనుండి జరిగే ప్రయత్నాలపట్ల అప్రమత్తత వహించాలని శ్రీ శాస్త్రి హితవు చెప్పారు.

దేశం అంతరంగికంగా, విదేశాల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిఘటించడానికిగాను స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్నట్టి త్యాగనిరతి భావం కాంగ్రెసు సంస్థలో తిరిగి వెల్లివిరియవలసిన అవసరముందన్నారు శ్రీ శాస్త్రి.

నిన్న సమాప్తమయిన ఏ. ఐ. సి. సి. సమావేశం "ఒక చరిత్రాత్మక మయిన సంఘటన" అని ఆయన వర్ణించారు.

నూతనాధ్యాయం

ఈ సమావేశం కాంగ్రెసు సంస్థలో ఒక అపూర్వమయిన ఉత్సాహాన్ని కలిగించింది.

కాంగ్రెసు సంస్థ చరిత్రలోనే ఈ సమావేశం నూతనాధ్యాయాన్ని ప్రారంభించిందన్నారు.

ఇలాంటి సమావేశం స్వాతంత్ర్యం సముపార్జనకు ముందు జరిగేవన్నారు.

కాంగ్రెసు నాయకులు పదవికోసం ప్రాకులాడటంలేదనీ, పార్టీ శ్రేయస్సు సంక్షేమం దృష్ట్యా తమ మంత్రి పదవులను నాయకులు వదులు కోగలరని ఈ సమావేశం విస్పష్టపరచినదని శ్రీ శాస్త్రి అన్నారు.

ప్రతిపక్ష పార్టీలు

దేశానికి నాయకత్వం వహించగలదే ప్రతిపక్ష పార్టీ ఏ ఒక్కటీ లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

ప్రతిపక్ష పార్టీలన్నీ పొత్తుకలసి రెండు వేలకన్న యెక్కువగా అవి దేశాన్ని నడుపజాలవు. వాటిమధ్యగల రాజకీయ విభేదాలే అటంకంగా ఏర్పడుతాయి. సామ్యవాద సమాజ ప్రాతిపదికపై దేశాన్ని నడపగలిగే పార్టీ కాంగ్రెసు ఒక్కటే" అని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి అన్నారు.

కాంగ్రెసునుకానీ, నెహ్రూనాయకత్వాన్నిగానీ బలహీన పరచడానికి ప్రతిపక్షపార్టీలు ప్రయత్నిస్తే వాటిని కాంగ్రెసువాది ధైర్యముతో, కృతనిశ్చయముతో ప్రతిఘటించ వలసి ఉంటుందనీ ఆయనఅన్నారు.

ఈ ప్రమాదాలన్నింటినీ ఎదుర్కొనటానికి కాంగ్రెసు వాదులంతా సంఘటితం కావాలి. పార్టీ విభేదాలతో తలదూర్చరాదనీ, దేశాన్ని ప్రగతి పథం వైపు తీసుకవెళ్ళడానికి వీటన్నింటినీ అధిగమించాలనీ ఆయనచెప్పారు.

శ్రీనగర్‌కు చౌదరి రాక

శ్రీనగర్, ఆగస్టు 11

భారత ప్రధాన సైన్యాధికారి జనరల్ జె. ఎన్. చౌదరి స్వల్పకాలపర్యటనపై నిన్న ఇక్కడికి అరుదెంచారు.

అభివృద్ధి నిరోధక వర్గాలపై ప్రవదా పత్రిక దుమ్మెత్తిపోత

మాస్కో, ఆగస్టు 11

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లక్ష్యంగల దేశీ విధానానికి, ఏ కూటమిలోనూ చేరరాదన్న దైదేశిక విధానానికి వ్యతిరేకంగా ఇండియాలోని అభివృద్ధి నిరోధక వర్గాలు ఇటీవల పెడమార్గాన్ని అవలంబిస్తున్నాయని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రవదా" నిన్న ప్రచురించిన ఒక సుదీర్ఘమైన వ్యాసంలో పేర్కొన్నది.

"ఇండియాలో అభివృద్ధి నిరోధక వర్గాల కుతంత్రాలు" అనే శీర్షికతో ఈ వ్యాసాన్ని ప్రచురించినది, "ఇండియాలో అభివృద్ధి నిరోధక వర్గాలు, సామ్రాజ్యవాద అనుకూల వర్గాలు" అని పేర్కొంటూ ప్రవదా అలా బహిరంగా విమర్శించడం అరుదైన చర్యగా భావిస్తున్నారు.

నెహ్రూ ప్రభుత్వం అవలంబిస్తున్న ఏ కూటమిలోనూ చేరరాదన్న విధానాన్నీ, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లక్ష్యాన్ని ఈ వ్యాసం బలపరుస్తున్నది.

అయితేతమవిధానాలకువ్యతిరేకంగా అభివృద్ధి నిరోధకవర్గాలు తెస్తున్న మితిమీరిన పత్తడిపట్ల ఆందోళనను వ్యక్తపరిచింది:

ఏ కూటమిలోనూ చేరరాదన్న విధానాన్ని, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి విధానంపట్ల ఈ అభివృద్ధి నిరోధక వర్గాలు సదా వ్యతిరేకంగానే ఉంటున్నాయనీ, అయితే ఈ విధానాలకు బహిరంగ ప్రచారం ఉన్న కారణంగా ఇటీవల సంవత్సరాలలో ఆ వర్గాలు బహిరంగంగా దాడి సల్పలేకపోయిన వనీ ఈ వ్యాసం పేర్కొన్నది.

చైనా - భారత సరిహద్దు వివాదాన్ని పేర్కొంటూ, ఆ సంఘర్షణ మూలంగా దేశం యావత్తూ ఏకమైనదనీ, అయితే సరిహద్దు సంఘర్షణకు పురస్కరించుకుని భారత అభివృద్ధి నిరోధక వర్గాలు తమ బలాలను పటిష్టం చేసుకున్నాయని వ్రాసింది.

అందుకు ఆచార్య కృపలానీ, మసానీ ఉప ఎన్నికలలో విజయం పొందడమే నిదర్శనమని పేర్కొన్నది.

పశ్చిమ దేశాల ఆయుధ సహాయం

పశ్చిమ దేశాలనుండి ఇండియా పొందుతున్న ఆయుధ సహాయం గురించి ఈ వ్యాసంలో ప్రస్తావించలేదు. అయితే పశ్చిమదేశాల కూటమిలోనికి ఇండియా చేరాలని అభివృద్ధి నిరోధక వర్గాలు తెస్తున్న పత్తడిపట్ల ఆందోళనను వ్యక్తపరిచింది.

సంయుక్త వైమానిక విన్యాసాలు

ఇటీవల అమెరికా, బ్రిటన్ నుండి సైనిక ప్రతినిధి వర్గాలు రావడంపట్ల సంయుక్త వైమానిక విన్యాసాలు, అమెరికా ట్రాన్స్‌మిటర్ ఒప్పందాన్ని ఈ వ్యాసం విమర్శించింది.

.....

చిత్రసమీక్ష:

మంచిరోజులు వస్తాయి

మంచివాళ్ళకు మంచిరోజులు వస్తాయనే ఆశారేఖలను ఒక సాంఘిక గాథలో అడుగడుగునా ప్రస్ఫుటీకరించిన చిత్రం కౌసల్యా ప్రొడక్షన్స్‌వారి "మంచి రోజులు వస్తాయి" ఐనవారినే పంచించే స్వార్థపరుల జీవితాల్లో కుటిలతను బయల్పరచడానికి విధి విలాసము మీద ఆధారపడకుండా బుద్ధిపౌరుషం మీద ఆధారపడుతూ పాత్రలను నడిపించిన కథ ఇది.

లారీల సంస్థ యజమాని రఘు (జగ్గయ్య) చిన్నవాడైనందున తల్లి దండ్రులులేనందున పెంచి లారీసంస్థను నిర్వహిస్తున్న మేనమామ పైలాసము (రాజనాల, పూర్తిస్వార్థపరుడై కార్మికులకు అన్యాయం చేస్తుంటాడు. మేనకోడలు అన్నపూర్ణ (జూ శ్రీరంజని) మాత్రం మామయ్యకు రాలు, మేనమామ పైఖరులు రఘుకు గమనించి సంస్థను స్వయంగా నిర్వహించుకోదలుస్తాడు. ఈలోపలే పల్లెటూరి పిల్ల జానకి (జమున)తో పరిచయమై పెళ్ళాడుతాడు. కైలాసంరఘుఅన్నదూరుతప్పించుకోడానికి మందుపెట్టి పిచ్చివాణ్ణి చేస్తాడు. జానకి భర్తనువెతుక్కుంటూ పట్నం వచ్చి లారీ డ్రయివరు కృష్ణ (కాంతారావు) సహాయంతో పైలాసం ఇంట పనిమత్తెగా చేర్తుంది. భర్త రఘు పరిస్థితిని గమనించి కృష్ణకు చెప్పగా అతడు ఆసుపత్రిలో చేర్పించి నయం చేయిస్తాడు. రఘు ఆస్పత్రిలో ఉన్నప్పుడు జానకినిబలాత్కరించబోయి భంగపడిన పైలాసం కృష్ణకు, జానకికి అక్రమ సంబంధం అంటగట్టి ప్రచారం చేసి తనకు వత్తాసుగా ఉంటున్న నాగు అనే రౌడీని హత్యచేసి ఆ నేరం కృష్ణపైకి వచ్చేట్లు చూస్తాడు. రఘుపిచ్చివాడై వచ్చి జానకిమీద అపవాదు విని దాని నిజానిజాలు మేనమామకు టిలతంత్రాలు కనుగొనే దుకు పిచ్చివాడుగానే నటిస్తాడు. చివరకు అనుమాన మేఘాలు చెదరిపోయి కొంత "స్టంటు" కూడా ఆడిగి పైలాసానికి కృష్ణ జన్మస్థానం, మిగిలినపాత్రలకు మంచిరోజులు వస్తాయి.

అరలు విషయాన్ని పైట పెట్టితే నిమిషంలో పరిస్థితులన్నీ సజావుగా మారే ఘట్టాల్లో కూడా తెలుగు పాత్రలు నిజాన్ని మరుగుపరచే ఉంచి దాదాపు 2 న్నర గంటలు దాటినట్లు తెలిసిన తర్వాతగాని ఒక్కొక్కనిజాన్నే పైటపెట్టకపోవడం సంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని పాటించినందువల్లనే నిర్మాతల్లో ఒకరు కథారచయిత అగు శ్రీ ఎస్. భావనారాయణ పాత్రలకు మంచిరోజులు సాధించ గలిగారు. ఈ చిత్రంలో జగ్గయ్య ఉత్తమంగా - ముఖ్యంగా పిచ్చివాని ఘట్టాలలో - నటించారు. జమున హావభావ విలాసాలు కూడా చక్కగానే ప్రదర్శించింది (మొదట్లో కొంతసేపు డైలాగ్స్ డెలివరీలో భానుమతి పోకడలుపోయినట్లనిపించింది.) జగ్గయ్య పిచ్చివాడుగా నటించినప్పుడు సందర్భానుసారంగా వినిపించిన నాల్గు "పారడీ పద్యాలు" చిత్రానికి మంచి ఆకర్షణ. మరోలారీ డ్రయివరుగా రమణారెడ్డి అతని ప్రియురాలు మోహినిగా సురభి బాలసరస్వతి, డ్రయివరు కృష్ణ మేనమరదలు రాధగా రాజశ్రీ తదితరులు యథోచితంగా నటించారు.

ముఖ్యంగా పేర్కొనదగినది యువకుడైన సంగీత దర్శకుడు ఎస్. పి కోదండపాణి కూర్చిన బాణీలు. పాటలన్నీ ప్రజారంజక గానాన్నాయనడం అతిశయోక్తి కాదు. సంభాషణల్లోకన్న ఆంధ్ర చాతుర్యం పాటల రచనలో యెక్కువ ప్రస్ఫుటించింది. నూతన దర్శకుడు జి విశ్వనాథం, నూతన నర్తన తారా తాంజలి ఈ చిత్రంద్వారా భవిష్యత్తుకు మంచిబాట వేసుకున్నారు. పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలైన ఈచిత్రం సాగర్, ప్యారడైజుల్లో విజయవంతంగా నడుస్తున్నది.

"మిర్రర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 11

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 10వ తేదీన శ్యాంరావన్ హోటల్‌లో జరిగిన సమావేశంలో "మిర్రర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అను పారిశ్రామిక సంచికను ఆవిష్కరించారు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త డా॥ జయంతి ధర్మతేజ, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్నలిజం శాఖాధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. గోవింద రాజన్ ప్రభృతులు హాజరయ్యారు.

పండిత పరిశోధకులు, సుప్రసిద్ధ భాషాసేవకులు కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయ కార్యకర్తలు శ్రీ. శే. బిరుదు వేంకటకృష్ణయ్య శతజయంతి సభ 12వ తేదీ సోమవారం సాయంకాలం 6-30 గంటలకు భాషా నిలయమున జరుగును.

అంజలిలో చూడండి

గోకుల్ అష్టమి ప్రత్యేక ప్రోగ్రాం

ఉ॥ 11-00 గం.

నవకళా నికేతన్ సమర్పించు:

హవామహల్

(6 డాన్సులు కలర్‌లో)

తా. రంగన్, పెంటెన్, తివారి.

సంగీతం: అవినాష్ వ్యాస్

రేపు, బుధవారం 3-00 గంటకు ప్రత్యేక మ్యాట్నీ

4 వ సంయుక్త వారం

కృష్ణావతారం, రామావతారంలో శ్రీ మహావిష్ణువును దర్శించి నేడే మీ జన్మాష్టమి జరుపుకోండి.



తా॥ కృష్ణకుమారి, జయంతి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య, మిక్కిలినేని, సత్యనారాయణ.

దర్శకత్వం: నమ్మాళ్వార్. సంగీతం: మల్లేశ్వరరావు.

ప్యాలెస్ అలంకార్ మార్కండేయ

హైదరాబాద్ సికింద్రాబాద్. వరంగల్.

అన్ని థియేటర్లలో ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్.

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

గురువారం 15-8-63 మధ్యాహ్నం 12-00 గంటలకు గొప్ప విడుదల

వసంత్ జోగ్లేకర్స్:

ఆజ్ కా కల్

పాటలు: సాహిర్. సంగీతం: రవి.

కథ: పి.ఎన్. దేశపాండే సంభాషణలు: అక్తర్-ఉల్-ఇమాన్

తా॥ అశోక్‌కుమార్, సునీల్‌దత్, నందా, తనూజా, సుదేశ్‌కుమార్, ఆగా, కమల్.

దిల్షాద్ - హైదరాబాద్ మినర్వా - సికింద్రాబాద్

ఆగస్టు 15 వ తేదీ గురువారం నుండి 18 వ తేదీ ఆదివారం వరకు 4 ఆటలు: మధ్యాహ్నం 12 గంట 3-15, సా॥ 6-30, రాత్రి 9-30.

దిల్షాద్‌లో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు, మినర్వాలో ఆటల వేళలందు అడ్వాన్స్ బుకింగ్.

దిల్షాద్ విడుదల.

నేడే చూడండి! నేడే చూడండి!

రహత్‌మహల్ - సుల్తాన్‌బజార్‌లో

సి. కె. సి. వారి

పతిగౌరవమే సతికానందం

[తెలుగు]

16వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అవతరణకై త్యాగంచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు పూర్ణాహుతి రీల్ కూడా చూపించబడుతున్నది.

ఆటలు: 6-30 మరియు 9-30.

—ఉదయశ్రీ విడుదల.

టిబెట్‌లో పెకింగ్ పరిపాలన ప్రతిఘటనోద్యమం

టిబెట్‌లో పెకింగ్‌పరిపాలన ప్రతిఘటనోద్యమం కొనసాగుతూనే వున్నదనీ, కేంద్ర అధికారులకు గడ్డు సమస్యగా తయారైనదనీ కొన్ని ప్రాంతాలు వున్నాయనీ చైనా పత్రికలు అంగీకరించాయి.

ఈ సంవత్సర ప్రారంభంలో చైనా నేపాలు సరిహద్దువద్ద 3000 మంది కొండజాతివారు ఠాంగచాటుగా సైనిక శకటాలదళంపై బడి, పందరాది చైనీయులను చంపి, విశేషమొత్తాలను, మందుసామగ్రిని వశపరచుకున్నాయని భారత దేశ పత్రికలలో వెలువడిన వార్తలను చైనా పత్రికలలోని పయి వార్తలు ఖాయపరుస్తున్నాయి. ఈ కొండజాతి ప్రజలకూ. వారి అనుచరులకూ స్థానిక ప్రజలు మద్దతు యిస్తున్నారని కూడ వార్తలు వచ్చాయి.

టిబెట్‌ను 1950 లో చైనా ఆక్రమించుకున్నప్పటినుంచీ సంపూర్ణ ఆధిపత్యంసాధ్యం కావడంలేదు. టిబెట్‌లో సాంఘిక వ్యవస్థను మతంనుంచి వేరుచేయాలని చైనాచేసిన ప్రయత్నము ఫలించలేదు.

టిబెటులోని మత, సాంఘిక ఆచారాల జోలికి వెళ్ళమని చైనా అధికారులు యిచ్చిన వాగ్దానాన్ని 1951లో పుల్లఘించడంలో చిక్కులు ప్రారంభమైనాయి.

టిబెటు ప్రజల మత విశ్వాసాలు, ఆచారాలు, అలవాట్లు గౌరవించబడతాయనీ, లామాల విహారాలు రక్షించబడి, వాటి ఆదాయం జోలికి వెళ్ళమనీ చేసుకున్న ఒప్పందంలో ఒక షరతు వున్నది. చైనా "సలహా సంఘం," టిబెటు పాలక వ్యవస్థలో జోక్యం కల్పించుకుని, ఆధిపత్యం వహిస్తోంది.

పెకింగ్ పాలకులు టిబెటులో కొత్తగా సృష్టించిన సహకార సంఘాలకు, సమష్టి క్షేత్రాలకూ లామాల విహారాలు తమ భూములన్నింటినీ విరాళాలుగా యివ్వాలని బలవంత పెడుతున్నారు.

ఆ విధంగా యిచ్చే భూములకు నష్టపరిహారం నిరంకుశంగా నామమాత్రంగా నిర్ణయించబడుతున్నది.

ముఖ్యంగా నార్పు, ఈశాన్య ప్రాంతాలు చైనాలో అంతర్భాగాలని చెపుతూ, అక్కడి విహారాలపై ముందుదాడి ప్రారంభమైంది. ఆ విహారాలలో మత, సాహిత్య కార్యక్రమాలను తగ్గించి వేయాలన్నారు. సుమారు 2469 విహారాలనూ, వాటిలోని 1,20,000 మంది లామాలనూ, సన్యాసినులను రక్షణీయకుడా చేయడం పరమ లక్ష్యం.

చిన్న చిన్న విహారాలను తడుపడేమూసివేసి వాటిని సాంకేతిక పాఠశాలలుగానూ, సైనిక నిలయాలుగానూ గుర్రపు శాలలుగాను మార్చివేశారు. విహారాలనుంచి వచ్చే ఆదాయం సరఫరాలు "రాష్ట్రీకరణ నిర్మాణానికి" విరాళాలుగా మార్చేశారు. లామాలచేత పెంకు ప్రాజెక్టులలో కాయకష్టం చేయిస్తున్నారు.

విహారాలు ఆహార వస్తువులను నిలవ చేయడం: పంపిణీ చేయడం నిషేధించబడింది. అప్పటి వరకూ విహారాలు అనాదికాలముగా ధాన్యాగారాలవలె వుండేవి.

చైనా భూభాగంలో "ముందడుగు" దళంలో చైనాపాలకులుమరింత గట్టిగా పిడికిలి బిగించారు. సైనికులను సరుకులను చేరవేయడానికి చైనా పాలకులు భారీరోడ్ల నిర్మాణముపై తమదృష్టినికేంద్రీకరించారు. చైనాలో మిగులుగావున్న కార్మికులను టిబెటులో స్థిరపడడానికి పంపారు.

టిబెటుకు చెందిన వేలాది యువకులను చైనా తీసుకువెళ్ళి "టిబెటు అభివృద్ధి" కృషిలో శిక్షణ యిస్తున్నారు. టిబెటులో ప్రతిపక్షాన్ని నిర్మూలించడంలో వారికి శిక్షణ ఇవ్వబడుతున్నది.

చైనా కుటిలనీతి

చైనా కుటిలనీతి ఫలించిందా? అసంతృప్తి పెచ్చుపెరిగి కొలదిచోట్ల విపరీతమైన తిరుగుబాట్లు సంభవించాయి. టిబెటును ఆనుకునివున్న జింక్వాన్ రాష్ట్రం చైనాదిలో కొండజాతి ప్రజలు 1956 లో అక్కడి విహారాలను మూసివేయ ప్రయత్నించినందుకు తిరుగుబాటులు చేశారు.

ఈ తిరుగుబాటు అతిత్వరలోనే దక్షిణ ప్రాంతాలకుకూడ వ్యాపించింది. సంస్కరణలు అమలు జరపడానికి తరుణం రాలేదని టిబెటులోని చైనా సైనిక దళాధిపతి చాంగ్ కోలా సైతం అంగీకరించారు.

1962 వరకూ "ప్రజాస్వామిక సంస్కరణలు" అమలు జరపబడవని మావో 1957 ఫిబ్రవరి 27 న ప్రకటించారు. అంతమాత్రాన టిబెటనులు సంతసించలేదు. కొద్దికాలం తర్వాత టూంఘులు రాష్ట్రములో టిబెటన్ దేశభక్తులు మరొక తిరుగుబాటు చేశారు.

ఇదిపశ్చిమప్రాంతానికికూడవ్యాపించింది. 1959 లో పెద్దఎత్తు తిరుగుబాటు జరిగింది. దలైలామా భారత దేశ ఆశ్రయం పొందారు.

చైనీయులు మావో వాగ్దానాన్ని మూలకు పెట్టి టిబెటులోని సంస్థలన్నింటినీ ధ్వంసం చేస్తున్నారు. సుమారు 10,000 మంది టిబెటన్‌లు చంపబడ్డారనీ, మరో అంతమందిని పైళ్ళకూ, వెట్టిచాకిరీ శిబిరాలకు పంపబడ్డారనీ తెలిసింది. టిబెటులోని ఉన్నత వంశీకుటుంబాలలో 70 శాతం, 2460 విహారాలలో 2186 విహారాలు తిరుగుబాటు చేశాయనీ, వాటిని అణచివేశామని పెకింగ్ ప్రభుత్వం స్వయముగా చెప్పుకున్నది.

లోబరుచుకోవడంఏలా?

"టిబెట్‌లో ప్రజాస్వామిక సంస్కరణలకు పార్టీ విధానాలను చర్యలను సక్రమముగా అమలు పర్చడి" అనే విషయముపై టిబెట్‌లోని కేంద్ర ప్రభుత్వం ప్రతినిధి చాంగ్ చింగ్‌పూ, 1962 మేలో సమావేశములోనే ఒక వ్యాసం వ్రాశాడు. అ లో ఇలాగ:

"కమ్యూనిస్టులు నాస్తికులు అయితే మతానికిలోబడిన, సహజమైన సాంఘిక పునాదులున్నాయని కమ్యూనిస్టులకు తెలుసు. ప్రజలను వర్గప్రభావం నుంచి తప్పించడమే కమ్యూనిస్టుల ప్రధమ కర్తవ్యం. తిరుగుబాటు సమయంలోనూ, ప్రజాస్వామిక సంస్కరణల అమలులోనూ కమ్యూనిస్టుపార్టీ మత స్వాతంత్ర్యపద్ధతిని ఒకచెప, వివాహ విహారాలలో వతం, భూస్వాముల సౌకర్యాలు, దౌర్జన్యాలను ప్రతిఘటిస్తూ వచ్చింది. విహారాలలో ప్రజాస్వామిక పరిపాలన ఏర్పాటు చేయబడింది.

టిబెటులో తిరుగుబాటు కొనసాగింపునకు రాజకీయశాస్త్రే బాధ్యులని చాంగ్ అంటారు. ప్రజలను కొనివేసే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని అంగీకరించని వారు కొందరున్నారనీ, అదే ముఖ్యకారణమనీ చాంగ్ అన్నాడు.

శ్రీ గోపాలకృష్ణ భజనమందిరం

32 వ వార్షికోత్సవం

సికింద్రాబాద్, ఆగస్టు 11

సికింద్రాబాద్ ఆకులబజారులోస్వస్తి శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ బ॥ శ్రీ కృష్ణజన్మాష్టమి, సోమవారం ఆగస్టు 12 వ తేదీ సాయంత్రము గం॥ 7 లకు జరుగును. ఆగస్టు 13 వ తేదీ మంగళవారం నుండి 1 నవంబరు వరకు ప్రతినిత్యం రాత్రి గం॥ 9-30 నుండి హరికథలు, సంగీత సభలు, నృత్యగాన విందోదములు జరుగును మరియు వినాయకచతుర్థి శుక్రవారం 23 - 8 - 63 రోజున సాయంత్రము 7 గంటలకు విఘ్నేశ్వర పూజ జరుపబడును. కావున అందరూ సకాలమునకు విచ్చేసి తీర్థ ప్రసాదములను స్వీకరించవలసినదిగా కోరబడుతున్నారు.

పాపన్నపేట విద్యార్థుల సమ్మె

పాపన్నపేట, ఆగస్టు 11

పాపన్నపేటలోని జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులు నాలుగురోజులుగా సమ్మె జరుపుతున్నారు. పరిస్థితి ప్రశాంతముగానే ఉంది. హెడ్మాస్టరు బదిలీకి అసమ్మతిగా విద్యార్థులీసమ్మె చేస్తున్నట్లు తెలుస్తున్నది.

20 వారం

సుమంత్ సెలక్ట్

అనిత సివజ్యోతి ఫిల్మ్స్ వారి

అవకుడ

వేంకటరత్న - పుల్లయ్య - పుల్లయ్య

ప్రతిరోజు 3 ఆటలు

2 గం. 6 గం 9-45 గం.

నేటి రాత్రి నేటి రాత్రి

ఆకర్షక నృత్యాలు, సాహస ప్రేమలతో భూమిమీద సముద్ర మధ్యంలో- ఇంతేకాదు హృదయాల్లో కూడా- భయంకర సంఘర్షణలను సృష్టిస్తూ అక్రమాలమీద సమరాన్ని చిత్రించిన అద్భుత చిత్రం

మద్రాస్ సినీ లేబొరేటరీ వారి:

నరాంతకుడు

(తెలుగు)

దర్శకత్వం: రామన్న.

తా: ఇ. వి. సరోజ, కుచలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం పద్మశ్రీ ప్రియదర్శిని, జెమిని చంద్ర.

కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

తనకైనవారే హింసించారు, తనకు అనుమానాలు పుట్టించారు చివరకు చెరిచివేసి తనకు నిష్కళంక ప్రేమను గ్రహించారు ప్రేమైక హృదయాల కథ అనుపమాన చిత్రం చూడండి.

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచిరోజులు వస్తాయి

నిర్మాత: ఎస్. భావనారాయణ దర్శకత్వం: బి. విశ్వనాథం సంగీతం: కోదండపాణి

తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, చదలవాడ, శ్రీధర్ జి (జూనియర్) రాజశ్రీ, సురభి బాలసరస్వతి.

సాగర్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్

రేపు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి - వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

Edited printed published by N. Narothum Reddy M. A. for the Golkonda publications Ltd. at golkonda printing press Hyderabad A. P.